జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ | శుక్రవారం 29 మే 2026 | సంపుటి : 01 | సంచిక : 155 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# సీఎం అంటే కామన్ మ్యాన్



- గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్
- ఎన్డీయే ఎగైన్ అండ్ ఎగైన్: చంద్రబాబు
- శాశ్వతంగా పార్టీని మోసింది, మోస్తోంది, మోయబోయేది కార్యకర్తలే
- ఈ మహానాడు సరికొత్త చరిత్ర సృష్టించిందన్న చంద్రబాబు
- "సంక్షేమం, అభివృద్ధితో పాటు సంపద సృష్టించాలి
- ఆదాయం పెంచుకోకపోతే మనం నిలబడే పరిస్థితి లేదు

**మంగళగిరి**

ప్రభుత్వం అనేక అసాధ్యాలను సుసాధ్యం చేసి చూపిందని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్డీయే సర్కార్ చేసిన పనుల్ని కేడర్ ప్రజల ఇళ్లకు వెళ్లి వివరించాలని సూచించారు. ప్రజల అవసరాలు గుర్తించి సాయం చేయాలన్నారు. అర్హులకు పథకాలు అందేలా చూడాలని వెల్లడించారు. అధికారులతో కలిసి నియోజకవర్గాల్లో పర్యటించాలని ఆదేశించారు. మంగళగిరిలో రెండో రోజు నిర్వహించిన మహానాడులో ఆయన పాల్గొని మాట్లాడారు. పబ్లిక్‌తో కనెక్ట్ చాలా ముఖ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏ స్థాయి వాళ్లు అయినా క్యారెక్టర్ ముఖ్యమని చిన్న మరక కూడా అంటకూడదని ఆదేశించారు. ఎవరూ వేలెత్తి చూపని విధంగా కార్యకర్తలు, నాయకులు ఉండాలని

- మిగతా3లో

ADR Association for Democratic Reforms

## 52శాతం తగ్గిన ప్రాంతీయ పార్టీల ఆదాయం

- ఇన్‌కమ్‌లో ఝా టాప్, టీఎంసీ సెకండ్
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారీగా తగ్గిన ప్రాంతీయ పార్టీల ఆదాయం
- అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 52 శాతం తగ్గుదల
- ప్రాంతీయ పార్టీల ఇన్‌కమ్‌లో తెలుగుదేశం ఫస్ట్ ప్లేస్

## జెన్‌జీ ఆశించే విధంగా సంస్కరణలు

- ఇగోలు లేకుండా చర్చకు టీడీపీ అందరి వేదిక: లోకేశ్
- సంస్కరణలపై ఇగోలు లేకుండా చర్చకు తెలుగుదేశం పార్టీ అందరి వేదిక
- మీడియాతో మంత్రి నారా లోకేశ్ ఇష్టాగోష్ఠి

**మంగళగిరి**



రాజకీయాలైనా, ప్రభుత్వమైనా సంస్కరణలకు తెలుగుదేశం నాంది అని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. 'కార్యకర్తే అధినేతతో పాటు నా తెలుగుదేశం - నా బాధ్యత నినాదాన్ని బలంగా తీసుకెళ్తామని' వెల్లడించారు. జెన్ జీ పార్టీ నుంచి ఏం అశిస్తుందో అందుకు తగ్గట్టుగా సంస్కరణలు నిరంతరం ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయాల్లో సంస్కరణలనేవి నిరంతర ప్రక్రియన్నారు.

- మిగతా3లో

## ఏపీలో 457 కి.మీ. హైస్పీడ్ రోడ్ కారిడార్

- మారనున్న ఏజెన్సీ ప్రాంతాల ముఖచిత్రం
- కోల్‌కతా-చెన్నై హైవేకు ప్రత్యామ్నాయంగా ఖరగ్‌పూర్-అమరావతి మార్గం నిర్మాణం
- మోర్త్ సూచించిన 3 ఎలైన్‌మెంట్లలో 'ఏజెన్సీ' మార్గానికే రాష్ట్రం మొగ్గు
- మొత్తం 1,107 కి.మీ.లలో ఏపీలో 457 కి.మీ.



## దీనిని రాజకీయం చేయువద్దని విజ్ఞప్తి

- సీబీఎస్ఓఎస్ఎం వివాదంపై స్పందించిన ప్రధాన్
- ఎలాంటి అవకతవకలు జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానన్న ధర్మేంద్ర ప్రధాన్
- వైఫల్యాలకు తాను బాధ్యత వహిస్తానని వ్యాఖ్య
- విద్యార్థులపై ఒత్తిడి పెంచేలా ప్రకటనలు చేయొద్దని విజ్ఞప్తి





## ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ నాయకులు అయ్యేవారా?

- విగ్రహ ఆవిష్కరణలో రేవంత్ రెడ్డి
- ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎన్టీఆర్ స్ఫూర్తితో పరిపాలన చేస్తున్నామన్న రేవంత్ రెడ్డి
- ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి భారీగా వచ్చిన అభిమానులు

# సంక్షేమ పథకాలపై యూనిఫైడ్ కార్డు

- ఆధార్ తరహాలో యూనిక్ ఐడెంటిటీ నంబర్
- సీఎం కీలక సూచనలు
- పౌరుల సమగ్ర సంక్షేమ పథకాలపై యూనిఫైడ్ కార్డు రూపొందించాలన్న సీఎం
- ఎంత లబ్ధి జరుగుతుందో తెలిసేలా కార్డులు ఉండాలని సూచన
- అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటా సేకరణకు ప్రత్యేక డ్రైవ్
- ఆధార్ తరహాలో నంబర్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్న రేవంత్



**హైదరాబాద్**

పౌరుల సమగ్ర సంక్షేమ పథకాలపై యూనిఫైడ్ కార్డు రూపొందించాలని అధికారులకు సీఎం రేవంత్?రెడ్డి సూచించారు. ఎవరికి ఎంత లబ్ధి జరుగుతుందో తెలిసేలా ఈ కార్డులు ఉండాలన్నారు. అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటా సేకరణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ తరహాలో యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని రేవంత్?రెడ్డి సూచించారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలనూ సేకరించాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో అందుబాటులో ఉండేలా 'సమగ్ర సంక్షేమ కార్డు'ను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డు ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలన్నారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. సమగ్ర సంక్షేమ కార్డు ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకే చోట

- మిగతా3లో



## ఢిల్లీకి సిద్ధరామయ్య, డీకే శివకుమార్

- ఆ విషయంపై అధిష్ఠానంతో చర్చలు!
- కొత్త శాసనసభాపక్ష నేత ఎంపిక, మంత్రివర్గ కూర్పుపై సిద్ధరామయ్య, డీకే శివకుమార్ అధిష్ఠానంతో చర్చ





## నీట్ రీటెస్ట్‌పై కేంద్రం కీలక నిర్ణయం

- ప్రధాని కార్యాలయం పర్యవేక్షణలో ఎగ్జామ్?!
- రీటెస్ట్ ప్రక్రియను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు



## తెలంగాణలో రాబోయేది బిజెపి డబుల్ ఇంజన్ సర్కారే

- ప్రశిక్షణ తరగతుల్లో ఎన్. రాంచందర్ రావు ధీమా
- దేశవ్యాప్తంగా యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు దిశగా అడుగులు.. స్వాగతించిన ముస్లిం మహిళలు.
- ఓట్ల రాజకీయం కోసమే 'ఎస్ఐఆర్'పై కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల దుష్ప్రచారం.
- రైతుల పక్షాన నిలబడేది బిజెపినే.. ధాన్యం చివరి గింజ కొనేవరకు పోరాటం ఆగేది లేదు.

# గొల్లప్రోలు ప్రజల దశాబ్దాల తాగునీటి కష్టాలకు పవన్ కళ్యాణ్ 'జీవధార'





**శరవేగంగా జలజీవన్ మిషన్ పనులు**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి** మాట ఇస్తే మడమ తిప్పని ప్రజానేత, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ దూరదృష్టి, ప్రజా సంక్షేమ సంకల్పం గొల్లప్రోలు పట్టణంలో సాకారమవుతోంది. నియోజకవర్గంలో దశాబ్దాలుగా పీడిస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే పవన్ కళ్యాణ్ దృఢ సంకల్పంతో గొల్లప్రోలు టౌన్ పరిధిలో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ధ్యేయంగా, కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'ప్రధానమంత్రి జల జీవన్ మిషన్' కింద పట్టణంలో నలుమూలలా నాలుగు కొత్త నీటి ట్యాంకుల ఏర్పాటుకు ఆయన శ్రీకారం చుట్టడంపై స్థానిక ప్రజల నుండి బ్రహ్మరథం పడుతున్నారు.

**క్షేత్రస్థాయిలో జనసేన బృందం పరిశీలన -- ప్రజల్లో హర్షాతిరేకాలు**

డిప్యూటీ సీఎం ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ, గురువారం గొల్లప్రోలు టౌన్ 2వ వార్డులో నూతన ట్యాంకర్ నిర్మాణ స్థలాన్ని జనసేన పార్టీ ప్రతినిధుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. గొల్లప్రోలు టౌన్ జనసేన ఇంచార్జ్ మామిడాలా సూరిబాబు, జనసేన నాయకులు బలిరెడ్డి గంగబాబు, బసా చిట్టిబాబు, పేకేటి సుబ్రమణ్యం(సుబ్బు), మొగిలి రాజా,తలారి శ్రీనివాస్,దండు వీరబాబు, అకిరెడ్డి శ్రీను,అరిపి శ్రీను,తలారి కామరాజు, బండకాయల దొరబాబు, కర్రెడ్ల సత్తిబాబు, గండే కిరణ్,6వ వర్డ్ ఇంచార్జి బసా రాజా,రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు, తదితరులు స్వయంగా పర్యటించి, పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి, వారికి అందబోయే శాశ్వత నీటి వసతిపై భరోసా కల్పించారు.

**ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు పవన్ కళ్యాణ్ -- జనసేన నేతలు**

ఈ సందర్భంగా జనసేన నాయకులు , పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ, పిఠాపురం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య లక్ష్యం. వేసవి కాలంలోనైనా, సాధారణ రోజుల్లోనైనా సరే.. ఏ ఒక్కరు కూడా నీటి కోసం మైళ్ళ దూరం నడవకూడదు, రూపాయి ఖర్చు పెట్టకూడదనే ఉద్దేశంతో ఈ ట్యాంకర్ల ద్వారా నిరంతర మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం" అని స్పష్టం చేశారు.

**కృతజ్ఞతలు తెలుపుతున్న గొల్లప్రోలు ప్రజానీకం**

గత పాలకులు ఓట్ల కోసం హామీలు ఇచ్చి వదిలేస్తే, పవన్ కళ్యాణ్ పదవిలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇంతటి భారీ ప్రాజెక్టును మంజూరు చేయించి పనులు ప్రారంభించడం పట్ల గొల్లప్రోలు టౌన్ ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఆనందాశ్రువులు రాల్చుతున్నారు. తమ వార్డులో తాగునీటి కష్టాలను తీరుస్తున్న 'ప్రజా బంధువు' పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమిస్తున్న జనసేన నాయకులకు స్థానిక ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

# ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ నాయకులు అయ్యేవారా?



హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రీవనం సర్కిల్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అభిమానులు భారీగా వచ్చారు. పురుషులతో సమానంగా మహిళలకు ఓటు : భారతదేశం గర్వించదగిన గొప్ప నేత ఎన్టీఆర్ అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలుగుజాతికి స్ఫూర్తి నింపిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. దేశ చరిత్ర నుంచి స్ఫూర్తి పొందాలంటే ముగ్గురు జాతిరత్నాలను స్మరించుకోవాలని రేవంత్? అన్నారు. అంబేద్కర్, ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ భారతదేశ జాతిరత్నాలంటూ కొనియాడారు. సామాన్యుడికి ఓటు హక్కు ఇచ్చిన అంబేద్కర్‌ను స్మరించుకోవాలి, పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించారని తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పరిపాలన చేస్తున్నాం : ఇందిరాగాంధీ ఉక్కు మహిళ అని అన్నారు. ప్రపంచదేశాల ముందు దేశాన్ని తలెత్తుకునేలా ఇందిరాగాంధీ చేశారని సీఎం అన్నారు. నీతి, నిజాయతీ, ఉక్కుసంకల్పం కలిగిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. హైదరాబాద్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఎలా పెడతారని కొందరు ప్రశ్నిస్తున్నారన్న సీఎం, కులాలు, మతాలు, భాషలకు అతీతంగా గర్వించదగిన నేత ఎన్టీఆర్ అని రేవంత్?రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ స్ఫూర్తితో పరిపాలన చేస్తున్నామని, ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ తనకు జీవితకాలం గుర్తుంటుందంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ భారత్‌ను ప్రపంచ దేశాల ముందు తలెత్తుకునేలా చేశారని కొనియాడారు. భూసంస్కరణలతో పేదలకు ఎంతో లబ్ధి చేకూర్చారని, తెలుగుజాతిలో స్ఫూర్తి నింపిన నేత ఎన్టీఆర్ అని బడుగు, బలహీనవర్గాల కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారని వివరించారు.

"కాంగ్రెస్ ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎలా ఆవిష్కరిస్తారని కొందరు ప్రశ్నిస్తున్నారు. కులమతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా దేశం గర్వించదగిన నాయకుడు ఎన్టీఆర్. అందుకే ఆయన విగ్రహాన్ని హైదరాబాద్ నగర నడిబొడ్డులో ఆవిష్కరించుకున్నాం. నాకు జీవితకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం. ఈ విషయంలో ఎవరు ఎలాంటి విమర్శలు చేసినా భయపడను" - రేవంత్ రెడ్డి, సీఎం కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎవరు? : ఆనాడు ఇందిరాగాంధీ తెలంగాణ ప్రాంతం నుంచి మర్రి చెన్నారెడ్డి, పీవీ నరసింహారావు, వెంకటస్వామిలాంటి నేతలను అందించారని, ఎన్టీఆర్ తెలంగాణ ప్రాంతానికి తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి, మండవ వెంకటేశ్వరరావు, దేవేందర్‌గౌడ్, మోత్కుపల్లి లాంటి నేతలను అందించారని సీఎం గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎవరు? ప్రశ్నించారు. ఎన్టీఆర్ నీడన బతికిన మీరు ఆయన్ను తక్కువ చేసి మాట్లాడటం సమంజసమా? ఎన్టీఆర్ లేకుండానే నాయకులయ్యారా? నిలదీశారు. ఎన్టీఆర్ ఆశీర్వాదంతోనే పాలితులుగా ఉన్న ఎంతో మంది పాలకులయ్యారని అన్నారు. గ్రామాల్లో పటేల్ పట్వారీ వ్యవస్థను ఎన్టీఆర్ రద్దు చేసి పేదలకు విముక్తి కల్పించారని, ఆయన పేరు పెట్టుకున్న కొందరు నకిలీలు కూడా రాజకీయాల్లో ఉన్నారని పేర్కొన్నారు.

"వ్యవసాయాన్ని పండుగ చేయటమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ఎన్టీఆర్ అమలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న నిరుపేదలకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను చేశాం. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నాం" - రేవంత్ రెడ్డి, సీఎం

ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదు : టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్? మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చామని, నిలబెట్టుకున్నామని తెలిపారు. మాట ఇస్తే కాంగ్రెస్ నిలబెట్టుకుందనడానికి ఇదే నిదర్శనని వెల్లడించారు. ఎన్టీఆర్‌ను ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదని సూచించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ పాలన మాదిరే రేవంత్‌రెడ్డి పరిపాలిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. తెలుగువాడి గుండెల్లో నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్? : జాతి గర్వించదగిన వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది జూబ్లీహిల్స్ ప్రజల కోరిక అని అన్నారు. తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.

## ఏపీలో 457 కి.మీ. హైస్పీడ్ రోడ్ కారిడార్

సరకు రవాణా వేగంగా సాగేలా పశ్చిమ బెంగాల్‌లో ఖరగ్‌పూర్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వరకు నిర్మించతలపెట్టిన హైస్పీడ్ రోడ్ కారిడార్ మన రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల మీదుగా వెళ్లనుంది. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) మొత్తం మూడు ఆప్షన్లను సూచించింది. అందులో ఏజెన్సీ ప్రాంతాన్ని ఎక్కువగా కవర్‌చేసేలా ఉన్న ఎలైన్‌మెంట్‌కు కూటమి ప్రభుత్వం ప్రాథమికంగా అంగీకారం తెలిపింది. ఈ 4 వరుసల కారిడార్‌కు ఆనుకొని అనేక ప్రాంతాలు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఎన్‌హెచ్-516కి సమాంతరంగా.. మోర్త్ సూచించిన ఆప్షన్ 1: కోల్‌కతా-చెన్నై మధ్య ప్రస్తుతమున్న ఎన్‌హెచ్-16లో ఖరగ్‌పూర్ నుంచి విజయవాడ సమీపంలో అమరావతి ఔటర్ రింగ్‌రోడ్ వరకు హైవేను హైస్పీడ్ కారిడార్‌గా మార్చేలా సూచించారు. ఆప్షన్ 2: ఇందులో పశ్చిమబెంగాల్, ఒడిశాలలోని బహరగోరా, ఝార్ఖండ్, భంజనగర్, కామాఖ్యనగర్, పద్మాపూర్ మీదుగా రాష్ట్రంలోకి ప్రవేశించి పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాడేరు, చింతపల్లి, గోకవరం, మక్కువ, అరకు, కన్నాపురం, కామవరపుకోట, ద్వారకా తిరుమల, జంగారెడ్డిగూడెం, దేవరపల్లి, నూజివీడు మీదుగా ఆగిరిపల్లి సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్‌లో కలుస్తుంది.ఆప్షన్ 3: ఖరగ్‌పూర్ నుంచి పశ్చిమబెంగాల్, ఝార్ఖండ్, ఒడిశా మీదుగా వచ్చి ఏపీ సరిహద్దులో కుంట మీదుగా చింతూరు, చింతలపూడి, కుకునూరు, విస్సన్నపేట మీదుగా మైలవరం సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్‌ను కలిసేలా ప్రతిపాదించారు.

ఇందులో రెండో ఆప్షన్ ఎలైన్‌మెంట్‌కు రాష్ట్రప్రభుత్వం సమ్మతి తెలిపింది. ఇది విజయనగరం-రాజమహేంద్రవరం మధ్య ఏజెన్సీ ప్రాంతాల మీదుగా విస్తరణ పనులు జరుగుతున్న 'ఎన్‌హెచ్-516ఇ'కి అనేక చోట్ల సమాంతరంగా వెళ్తుంది.

ప్రాజెక్ట్‌కు రూ.75,629 కోట్లు అవుతుందని అంచనా : రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలిపిన మార్గం మొత్తం 1,107 కి.మీ. (పశ్చిమబెంగాల్‌లో 65 కి.మీ., ఝార్ఖండ్- 63, ఒడిశా- 522, ఏపీలో 457 కి.మీ.). ఇందులో 1,057 కి.మీ. గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ ఉంది. అలాగే ఆంధ్రప్రేదశ్?లో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 202 కి.మీ., పార్వతీపురం మన్యం జిల్లాలో 116 కి.మీ., ఏలూరు జిల్లాలో 111 కి.మీ., తూర్పుగోదావరి జిల్లాలో 28, మేరకు ఉంటుంది. ఈ కారిడార్ ప్రస్తుతమున్న కోల్‌కతా-చెన్నై హైవేకు గరిష్ఠంగా 120 కి.మీ., కనిష్ఠంగా 20 కి.మీ., దూరం నుంచి వెళ్లనుంది.

అలాగే గంటకు 100 నుంచి 120 కి.మీ. వేగంతో వాహనాలు వెళ్లేలా దీన్ని నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ప్రాజెక్ట్‌కు రూ.75,629 కోట్లు అవుతుందని అంచనా ఉంది.

## గుంతకల్లు మఠం బసయ్య శాస్త్రికి ప్రత్యేక సన్మానము



**గుంతకల్లు మే 28 (ప్రజా జ్యోతి):** గురువారం ఎమ్మిగనూరు పట్టణంలో అయ్యప్ప స్వామి ఆలయం లో జరుగుతున్న వీరశైవ ధర్మ వేసవి శిక్షణ శిబిరాన్ని రాష్ట్ర జంగమ మహేశ్వర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మహర్షి విజయ్ కుమార స్వామి, చంద్రశేఖరయ్య స్వామి సందర్శించారు. సంఘం అధ్యక్షుడు గురు శాంతయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శిక్షణ ఇస్తున్న గుంతకల్లుకు చెందిన మఠం బసవయ్య స్వామిని గిరి గిట్ల బసవయ్య శాస్త్రి, మంజునాథ్ మరియు వారి శిష్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు.

## కూనవరంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

**ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు -- సోదరభావం, సమానత్వం సందేశం**





**కూనవరం మే 28 ప్రజాజ్యోతి :**కూనవరం మండలంలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక పాత మసీదు ఆవరణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత గురువు బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, సమాజంలో అందరూ సమానంగా ఉండాలని సందేశమిచ్చారు. పెద్దల పేరుమీద కుర్బానీలు నిర్వహించి వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థనలు చేశారు. అలాగే ప్రతి ముస్లిం పవిత్ర స్థలమైన మక్కాను దర్శించుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ప్రతి రోజు ఐదు పూటల నమాజ్ చేయడం ద్వారా అల్లాను స్మరించాలని, పవిత్ర ఖురాన్‌లో చెప్పిన సద్గుణాలు, మానవత్వం, నీతి గురించి చిన్న కథల రూపంలో ముస్లిం సోదరులకు వివరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువులు, చిన్న పిల్లలు, పెద్దలు, యువకులు పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు





**కంబదూరు మే 28:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా బక్రీద్ వేడుకలు నిర్వహించిన ముస్లిం సోదరులు తొలుత ముస్లిం సోదరులందరూ జామియా మసీద్ దగ్గరకు చేరుకొని అక్కడి నుంచి ర్యాలీగా ఈద్గా మైదానం కు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో చేరుకుని బక్రీద్ పర్వదిన సందర్భంగా ఈద్-ఉల్- అజ్ హా ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం బక్రీద్ పర్వదిన విశిష్టత గురించి యూసుఫ్ మౌలానా, ముస్లిం సోదరులకు తెలియజేశారు. అనంతరం మౌలానా, దువా చేస్తూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దువా చేశారు. అనంతరం ముస్లిం సోదరులు, ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నేడుశుక్రవారం స్వాతి నక్షత్రం సందర్భంగా పెద్ద కందుకూరు గ్రామంలో వెలిసిన శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి.విశేశ పూజలు.



**అళ్లగడ్డ:మే=28 ప్రజాజ్యోతి** అళ్లగడ్డ నియోజకవర్గంలోని పెద్ద కందుకూరు గ్రామంలో శ్రీయోగానంద లక్షిమి నరసింహ స్వామి సన్నిధిలో ఉదయం నుండి భక్తుల చేత అభిషేకాలు విశేష పూలలంకరణ జరుగును వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు మరియు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ జరుగును, శ్రీరామ దండు భజన సంఘం (పుల్లయ్య) వారిచే భజన జరుగును అందరికీ ఇదే మా యొక్క ఆహ్వానము జై నరసింహ స్వామి

# కార్యకర్తల సంబరాలతో రెండవ రోజు మహానాడు

# కార్యక్రమానికి హాజరైన మహాదేవపురం టిడిపి నాయకులు

**కార్యకర్తలకు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి**



**నంద్యాల (సిరివెళ్ల) ప్రజాజ్యోతి :మే=28** మండలంలో కార్యకర్తల ఉత్సవంతో వైభవంగా జరుగుతున్న మహానాడు కార్యక్రమం కార్యకర్తలతో పసుపు పండుగల మారిందని కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అలాగే మహాదేవపురం టిడిపి ఇంచార్జ్ మహేష్ శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర గారు తెలిపారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు సిరివెళ్ల మండల కేంద్రంలో మినీ మహానాడు కార్యక్రమం భారీగా విజయవంతం చేసినందుకు టిడిపికార్యకర్తలకు భూమా అభిమానులకు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,అలాగే మహాదేవపురం టిడిపి ఇంచార్జ్ మహేష్, శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర, కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముందుగా అన్న నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని వారు తెలుపుతూ, మహానాడు కార్యక్రమాన్ని రెండు రోజులపాటు స్థానిక సిరివెళ్ల పట్టణంలోని టిడిపి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమం సరికొత్త డిజిటల్ రికార్డు సృష్టించాయి. సాంకేతికతను అద్భుతంగా వాడుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా1875 క్లస్టర్ల నుంచి వర్చువల్ విధానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అపూర్వ స్పందన వచ్చిందని ఆయన తెలుపుతూ రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మహాదేవపురం టిడిపి నాయకులు, పగడాల గురుబ్రహ్మం, వేల్పుల పోలరాజు,అంగడి శ్రీను, మధు, చిన్న, కోటిలింగం, తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఉత్సాహంగా రెండవ రోజు మహానాడు పసుపు పండగ





**గుంతకల్లు మే 28 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో 6వ క్లస్టర్ ఇంచార్జ్ నగరడోణ రవికుమార్ ఆధ్వర్యంలో బీరప్ప గుడి గుంతకల్ల స్వామి కళ్యాణ మండపం నందు ఉత్సాహం గా రెండవ రోజు పసుపు పండగ వర్చువల్ మహానాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి హాజరవ్వడం జరిగింది. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని సభ ప్రాంగణం లో తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ డిజిటల్ మహానాడు అయినా కూడా ఎంతో ఓపికతో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేసిన నా టిడిపి కుటుంబ సభ్యులకు మరియు కార్యకర్తలకు ఎన్టీఆర్ అభిమానులకు నా హృదయపూర్వక ధన్యవాద ములు తెలియజేస్తూన్నారు అనంతరం డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తలు మధ్యన కూర్చుని వీక్షించారు అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నాయకులు కార్యకర్తలకు స్వ యంగా భోజనాలు వడ్డించి పసుపు పండగ మహానాడు ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు అభ్యర్థులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీ రామారావు





**- ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా మహానాడు కార్యక్రమం**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు**

**- పెనమలూరు అబ్జర్వర్ గా నియమితులైన సందర్భంగా శాలువాతో సత్కరించిన ఎంపీ**

**- పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు**

**- పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తా**

**- నాయకులు ,కార్యకర్తలను సమన్వయంగా పనిచేస్తా : ఎరుబోతు రమణారావు**

**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా విజయవాడ పార్లమెంట్ కార్యాలయంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు పాల్గొన్నారు. జయంతి సందర్భంగా పార్టీ నాయకులతో ,కార్యకర్తలతో కలిసి ఇరువురు కేక్ కట్ చేశారు. అనంతరం పెనమలూరు నియోజకవర్గానికి అబ్జర్వర్గా నియమితులైన ఎరుబోతు రమణారావు ని ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ మరింత బలోపేతం కావడానికి నాయకులు, కార్యకర్తలతో సమన్వయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని , ప్రజా సమస్యల పరిష్కారానికి ఆహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షుడు శ్యామ్ ఆధ్వర్యంలో ఆనందోత్సవ సందర్భంగా యువకులు.

**పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ.**



**అనంతగిరి మండలం.మే 28.** ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల కేంద్రం అయిన సామాజిక భవనం ఆవరణలో 27.28 తేదీలలో నిర్వహించిన మహానాడు పండగ కార్యక్రమం విజయవంతం కావడంతో విజయవంతం సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షుడు శ్యామ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు. యువకులు గురువారం నాడు అనంతగిరి కేంద్రంలో ఆనందోత్సవ భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు జై ఎన్టీఆర్. జై చంద్రబాబు నాయుడు. జై లోకేష్ అని భారీ నినాదాలు చేశారు మహానాడు కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని యూత్ అధ్యక్షుడు శ్యామ్ పిలుపు ఇవ్వడంతో యువకులు తరలివచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు యువకుల నినాదాలతో మండల కేంద్రం మారుమోగిపోయింది. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు. అభిమానులు మండల కమిటీ నాయకులు. యువకులు.మహిళా ప్రతినిధులు ఉత్సాహముతో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# ఘనంగా టీడీపీ హైబ్రిడ్ మహానాడు

**--ఎన్టీఆర్ జయంతితో ఉత్సాహంగా మహానాడు వేడుకలు.**

**--ఎల్ఈడి స్క్రీన్‌పై మహానాడు వీక్షించిన కార్యకర్తలు.**

**--రెండు రోజుల పాటు కొనసాగిన మహానాడులో నాయకులు,కార్యకర్తలు.**

**--ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన టీడీపీ శ్రేణులు.**



**మోతిగూడెం ప్రజాజ్యోతి మే 28 :** మండలం లో డొంకరాయి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం రెండు రోజుల పాటు ఘనంగా జరిగింది. సీనియర్ టీడీపీ నాయకులు, స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ పర్యవేక్షణలో, మండల పార్టీ అధ్యక్షుడు పొత్తూరి కాంతారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కరకా ప్రేమ కిరణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. మహానాడు రెండో రోజు సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని డొంకరాయి ఎన్టీఆర్ భవన్ కూడలి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రత్యక్ష ప్రసారమైన మహానాడు కార్యక్రమాన్ని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా కార్యకర్తలు వీక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, పార్టీ భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన పలు తీర్మానాలపై జరిగిన చర్చలను శ్రద్ధగా వినిపించారు. రెండు రోజుల పాటు కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోసం ప్రత్యేకంగా భోజన వసతులు ఏర్పాటు చేశారు. పాల్గొన్న వారందరికీ సకల సౌకర్యాలు కల్పించడంతో కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు,యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహానాడును విజయవంతం చేశారు. పార్టీ పట్ల కార్యకర్తల నిబద్ధత,ఐక్యత,ఉత్సాహం కార్యక్రమంలో స్పష్టంగా కనిపించాయి.

# హైబ్రిడ్ విధానంలో మహానాడు రెండో రోజు, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది జూమ్ యాప్

ద్వారా వీక్షించారు: తెలుగుదేశం పార్టీలీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి



**గుంతకల్లు మే 28 (ప్రజా జ్యోతి):** పట్టణంలో మహానాడులో రెండో రోజులో భాగంగా మే 28వ తేదీ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాప కులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామా రావు 103 జయంతిని పురస్కరించుకుని పరిటాల కళ్యాణమండపం నందు కేక్ కట్ చేసి నందమూరి తారక రామారావు ని స్మరించుకోవ డం జరిగింది. పేదలకు గూడు కూడు గుడ్డ అనే సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ను స్మరించుకోవడం జరిగింది. మహానాడు ఈ కార్యక్రమాన్ని హైబ్రిడ్ పద్ధతి లో దేశంలోనే ఏ పార్టీ చేయని విధంగా జూమ్, మరియు టెక్నికల్ విధానంలో తెలుగు దేశం పార్టీ చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది వీక్షించారని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కో క్లస్టర్ తలారి మస్తానప్ప, గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, మాజీ కౌన్సిలర్లు కృపాకర్, అరుణ, 23వ వార్డు ఇంచార్జ్ శ్రీనివాసులు, 25 వ వార్డు గంగానగర్ రఘు, యూనిట్ సభ్యులు, కె ఎస్ ఎస్ సభ్యులు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు నందమూరి అభిమానులు, టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పొందూరు లో ఘనంగా వర్చువల్ హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం

- ఎమ్మెల్యే కూన రవికుమార్ సారథ్యంలో మాజీ ఎంపీపీ కూన ప్రమీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమం- పసుపు మయంతో నిండిన ప్రాంగణం
- మహానాడు తో కార్యకర్తలలో నూతన ఉత్సాహం- అతని ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు - అభివృద్ధి , సంక్షేమం ,యువతకు ఉపాధి లక్ష్యంగా పరిపాలన - రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి
- పార్టీ సిద్ధాంతాలను ప్రతీ ఒక్క కార్యకర్త ప్రజల్లోకి ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి
- ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి , మాజీ ఎంపీపీ కూన ప్రమీల





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహానాయకుడు ,స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలే పార్టీకి ఆదర్శమని , ఆయన ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారదర్శక పాలన అందిస్తున్నారని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ సతీమణి కూన ప్రమీల అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎమ్మెల్యే రవికుమార్ సారథ్యంలో పొందూరు మండల కేంద్రంలో రెండు రోజుల పాటు డిజిటల్ విధానంలో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహానాడు లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ ప్రసంగంతో కార్యకర్తలలో నూతన ఉత్సాహం మొదలైంది.ఈ కార్యక్రమానికి పి. ఏ .సి.ఎస్ మాజీ అద్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ అబ్జర్వర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా కూన ప్రమీల మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి , సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తున్నారని ,రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి ఆయనతోనే సాధ్యమని తెలిపారు. మహిళలకు తెలుగుదేశం పార్టీలో ప్రత్యేక స్థానం కల్పిస్తున్నారని అన్నారు. పార్లమెంట్ లో మహిళా బిల్లు వీగిపోయినా టీడీపీ మాత్రం మహిళలకు రాజకీయ రంగంలో 33 శాతం చోటు కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న టిడిపి ప్రభుత్వానికి కార్యకర్తలే బలమైన పునాది అని అన్నారు.యువతకు భరోసానిస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ,యువనేత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రతీ కార్యకర్త పనిచేయాలని ,లోకేష్ బాటలో గ్రామ స్తాయి నుండి పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. స్తానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ సారథ్యంలో ఆమదాలవలస నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గంలో ప్రతీ గ్రామాల్లో సీసీ రోడ్లు , కాలువల నిర్మాణాలను చేపట్టి గ్రామాలను సర్వాంగ సుందరంగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆయన ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కసందర్భంగా రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు,మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ మహిళా పక్షపాతి చంద్రబాబు నాయుడని , మహిళల అభ్యున్నతికి ఆయన ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుండి మహిళలకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి , ప్రజా సంక్షేమానికి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారన్నారు. ఆయన నాయకత్వంలో ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయనిస్తున్నారని , పరిశ్రమల స్థాపనతో యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటుందని ,పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,పి. ఎ .సి.ఎస్ మాజీ అద్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ, జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, టి. ఎన్.టి.యూ.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణరావు , పి. ఏ.సి.ఎస్ చైర్మెన్ వండాన మురళీ , ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు , ఏ.ఎం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము , నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక, పూండ్రూ లక్ష్మీ , అనకాపల్లి రంగారావు ,టి. ఎన్.ఎస్.ఎఫ్ జనరల్ సెక్రటరీ గురాల సుమంత్ ,మేకా కిరణ్ చంద్ , అనకాపల్లి అనూష , పైడి అరుణ , మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహానాడు వేడుకలు

- తెదేపా నాయకులు హెచ్ ఎన్ రాము



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్ :మే 28:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో: అంజి: హిందూపురం మండల్ క్లస్టర్ 2 మహానాడు రెండవ రోజు కార్యక్రమం డిజిటల్ విప్లవానికి ప్రతీకగా అత్యంత క్రమశిక్షణతో పండుగ వాతావరణంలో విజయవంతంగా సాగింది స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించడంతో ప్రారంభమైన ఈ వేడుకలో మండలంలోని ప్రతి క్లస్టర్ కేంద్రంలో భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసి మంగళగిరి కేంద్ర కార్యాలయ ప్రత్యక్ష ప్రసారాలను కార్యకర్తలకు క్లియర్‌గా వీక్షించేలా చేశారు ఈ ఏడాది ప్రధాన ఇతివృత్తమైన స్త్రీ శక్తి మహిళా సాధికారత అంశాన్ని ప్రతిబింబిస్తూ మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావడం విశేషం అత్యాధునిక సాంకేతికత ద్వారా అధినేత చంద్రబాబు నాయుడు నారా లోకేష్‌ల ప్రసంగాలను వీక్షిస్తూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కీలక తీర్మానాలకు స్థానిక క్యాడర్ డిజిటల్ పద్ధతిలో మద్దతు పలికింది క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను అనుసంధానించడంలో ఈ డిజిటల్ మహానాడు సరికొత్త ఉత్సాహాన్ని నింపింది కార్యక్రమంలో మండల కన్వీనర్ హెచ్ ఎన్ రాము క్లస్టర్ 2 ఇన్చార్జ ప్రదీప్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ ఆనంద్ జిల్లా అధికార ప్రతినిధి ఆదినారాయణప్పా ఎక్స్ జెడ్పిటిసి శ్రీరాములు మాజీ ఎంపిటిసి అంజి మామాజీ ఎంపీటీసీ ఆంజనేయులు మాజీ సర్పంచ్ చిక్కిరప్ప తూముకుంట నరేష్ మహిళా అధ్యక్షురాలు అంజలి సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి తెలుగు యువత అధ్యక్షులు రామకృష్ణ ఆయకట్ట చైర్మన్ గోపాలప్ప బీసీసీఎల్ ప్రెసిడెంట్ బాబు మాజీ ఎంపీటీసీ ప్రకాష్ మదన గోపాల్ రెడ్డి టీ జీ నాగరాజు అమర్ నాగేష్ ఎంపీటీసీ నాగరాజు ఎంపీటీసీ శివ ఆయకట్ట చైర్మన్ బాబురెడ్డి స్టోర్ డీలర్ గోపాల్ రెడ్డి ఐ టీడీపీ మంజు విజయ్ రెడ్డి కే బీ నాగరాజు బోర్వెల్ నాగరాజు సీనియర్ నాయకుడు ఇ శివప్ప ఆర్ రామచంద్ర సీనియర్ నాయకుడు ఆదినారాయణప్పా బి సి కుమార్ డిష్ మూర్తి గారు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగింది

## అంతర్జాతీయ జూనియర్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన సంజన



**రామాపురం మే 28 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం గోపగుడిపల్లి గ్రామం గొల్లపల్లికి చెందిన యనపడ్డ గోవిందు కుమార్తె యనపడ్డ సంజన అంతర్జాతీయ జూనియర్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమైంది. అండర్-18 జాతీయ స్థాయి విభాగంలో ఆమె ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించింది. అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి మరియు కోచ్ శ్రీమతి ప్రసన్న జయశంకర్ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ శిబిరం అనంతరం ఏపీ స్టేట్ జూనియర్ బాలురు, బాలికల జట్లను ఎంపిక చేశారు. ఈ ఎంపికలో సంజన అద్భుత ప్రతిభ ప్రదర్శించి అంతర్జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. పుదుచ్చేరిలో మే 22 నుంచి 28 వరకు నిర్వహించనున్న నేషనల్ జూనియర్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో సంజన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనుంది. చిన్న వయస్సులోనే రాష్ట్ర స్థాయిని దాటి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సంజన తండ్రి యనపడ్డ గోవిందు మాట్లాడుతూ “మా కుమార్తె కష్టపడి సాధన చేసి ఈ స్థాయికి చేరుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాం” అన్నారు. గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు సంజనకు అభినందనలు తెలుపుతూ అంతర్జాతీయ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. సంజన విజయం గ్రామంలోని యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## సామర్లకోట ఆటో ప్రమాద బాధితులకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆర్థిక సహాయం



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** సామర్లకోట సమీపంలో జరిగిన విషాదకర ఆటో ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఉప్పాడ కొత్తపల్లి మండల జనసేన పార్టీ ఇంచార్జ్ రావు అక్షయ్ ఆధ్వర్యంలో గురువారం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాల్లో ఎవరికైనా ఉపాధి అవసరం ఉంటే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, చదువుకునే పిల్లలు ఉంటే వారి విద్యాభ్యాసానికి పూర్తి సహాయం అందిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు.అనంతరం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తరఫున బాధిత కుటుంబాలకు రావు అక్షయ్ చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రావు అక్షయ్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో తాగునీటి పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి కమిషనర్ శ్రీనివాస్‌లి

మురుగునీరు కలవకుండా అధికారుల ముందస్తు చర్యలు
తాటిపర్తి వద్ద అందుబాటులోకి మూడో బోరు పట్టణ
ప్రజలకు యథావిధిగా తాగునీటి సరఫరా




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు పురపాలక సంఘం అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. తాటిపర్తి నుండి గొల్లప్రోలు పట్టణానికి వచ్చే ప్రధాన తాగునీటి పైప్‌లైన్ లీకేజీకి గురైనట్లు గుర్తించిన వెంటనే వాటర్ వర్క్స్ సిబ్బంది రంగంలోకి దిగారు. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమించి లీకేజీ సమస్యను పూర్తిగా పరిష్కరించారు. ఈ మరమ్మతుల సమయంలో పైప్‌లైన్‌లోకి మురుగునీరు చేరకుండా అధికారులు అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.ఈ సందర్భంగా గొల్లప్రోలు నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పైప్‌లైన్ లీకేజీ కారణంగా పట్టణంలో తాగునీటి సరఫరాకు కొంత అంతరాయం ఏర్పడిందని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు తాటిపర్తి వద్ద అదనంగా మూడవ బోరును కూడా ప్రస్తుతం రన్నింగ్‌లోకి తీసుకువచ్చినట్లు ఆయన వెల్లడించారు. పట్టణ ప్రజలకు ఇకపై ఎలాంటి ఇబ్బంది లేకుండా కుళాయిల ద్వారా యథావిధిగా తాగునీరు సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.

## బక్రీద్ శుభాకాంక్షలు సిపిఎం. సుధాకర్ కోవెలకుంట్ల



**కోవెలకుంట్ల:మే=28ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల మండలంలోని ముస్లిం సోదరులకు సోదరీ మణులకు ముందుగా హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు , ప్రేమ, సోదరభావం, మానవత్వానికి ప్రతీకైన పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులం దరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ పవిత్ర సందర్భంగా ప్రతి ఇంట్లో ఆనందం నిండాలి... ప్రతి హృదయంలో శాంతి వెల్లివిరియాలి... ప్రతి కుటుంబం తమ ఆత్మీయులతో సంతోషంగా గడపాలి...బక్రీద్ మనకు నేర్పేది త్యాగం విలువ...సహనం గొప్పతనం...మానవత్వమే నిజమైన మతం అని! అల్లాహ్ ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆరోగ్యం, ఆనందం, ఐక్యత, అభివృద్ధి వెల్లివిరియాలని కోరుకుంటూ... మీ అందరికీ ఈద్-ఉల్-అద్హా శుభాకాంక్షలు మీ సిపిఎం.సుధాకర్

# తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహానాయకుడు ఎన్టీఆర్





**:పజ్జూరు విజయ్....!!**

**తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు...!!**

**జి.కొండూరు :(మే 28,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండల తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ ఆధ్వర్యంలో గురువారం,తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహానాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జి.కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ మాట్లాడుతూ....నిరంతర కృషి, పట్టుదల ఉంటే సామాన్య మనుషులు కూడా సమాజంలో ఋషులుగా, మహాపురుషులుగా ఎలా ఎదుగుతారనే దానికి నందమూరి తారక రామారావు నిలువెత్తు నిదర్శనమన్నారు.తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన కారణజన్ముడన్నారు. సినీ ప్రపంచంలో రాముడుగా, కృష్ణుడుగా వెండితెరపై చెరపలేని ముద్ర వేయడమే కాకుండా, రాజకీయ రంగంలో ధృవతారగా వెలిగారని,కేవలం అధికారం కోసమే కాకుండా పేద ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఆధునిక సంఘ సంస్కర్తగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోయారని పజ్జూరు విజయ్ తెలిపారు.అలాగే ప్రపంచ పటంలో తెలుగుజాతి ఖ్యాతిని, ఆత్మగౌరవాన్ని సగర్వంగా చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని,సమాజంలో అణగారిన, వెనుకబడిన వర్గాలకు అండగా నిలిచి, పేదల సంక్షేమానికి సరికొత్త చిరునామాగా మారిన ఘనత ఆయనదేనన్నారు.ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో జి. కొండూరు మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు,పజ్జూరు వెంకయ్య, పజ్జూరు వెంకటేశ్వరరావు(



బుల్లి), బాదినేని సీతారామరాజు పటా పంచుల నరసింహారావు, కందుల విశ్వ కుమార్, జైపాల్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ





**దువ్వూరు,మే 28 (ప్రజా జ్యోతి)** మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో గురువారం బక్రీద్ పండుగ వేడుకలు నిర్వహించుకున్నారు. పాత దువ్వూరులో ఈద్గాలో బక్రీద్ పర్వదినం సందర్భంగా సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువు పీరుజాదా సాబీర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రవక్త ఇబ్రహీం అల్లాహ్ ఆజ్ఞకు లోబడి తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధపడిన సంఘటనను స్మరించుకుంటూ,అల్లా చూపిన మార్గంలో నడవాలన్నారు. చెడు వ్యసనాలను, దుర్గుణాలను వదిలివే యాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ భగవంతుడు చూపిన దయ క్షేమమార్గం లోపయనించాలన్నారు.కుర్బాని గొప్పతనాన్ని వివరించారు.ఆకలి తో ఉన్న పేదలకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.రంజాన్ తర్వాత అత్యంత ప్రాముఖ్యత గల పండుగ బక్రీద్ అని, త్యాగానికి చిహ్నంగా ఈ పండుగను నిర్వహించుకుంటామన్నారు. మౌలానా పీరు జాదా జాఫర్ సాధక్ ఖురాన్ గొప్పతనాన్ని, బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను, నమాజ్ విశిష్టతను వివరించారు. ప్రార్థనల అనంతరము ముస్లిం లు ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దువ్వూరు పట్టణంతోపాటు మండల పరిధిలోని చింతకుంట, గుడిపాడు,కానగూడూరు ఇడమడక,కృష్ణంపల్లె,ఎర్రబల్లె,చల్లబసాయపల్లి, నేలటూరు తదితర గ్రామాలలో ని ఈద్గాలలో బక్రీద్ పండగను ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు.దువ్వూరులోని హస్మి మసీదులో ప్రత్యేక బక్రీద్ పండుగ ప్రార్థనలను నిర్వహించారు.బక్రీద్ పండుగ ప్రార్థనల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 2వ రోజు స్థానిక కే ఎస్ ఎం ప్లాజా లో వర్చువల్ హైబ్రిడ్ మహానాడు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

క్లస్టర్ - 1



పాతపట్నం మండలం



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** రెండవ రోజు వర్చువల్ హైబ్రిడ్ మహానాడులో పాల్గొన్న 9,600 మందికి భోజనాలు, సమావేశ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పార్టీ కార్యకర్తల సేవలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడు ఎమ్మెల్యే ఎంజీఆర్ రెండవ రోజు పాతపట్నం నియోజకవర్గం పరిధిలో గల ఐదు మండలాలలో 12 క్లస్టర్లలో నిర్వహిస్తున్న వర్చువల్ హైబ్రిడ్ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు,యూనిట్ మరియు బూత్ ఇన్చార్జులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానుల కోసం పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో సుమారు 9,600 మందికి పైగా నాయకులు,కార్యకర్తలు మహానాడు కార్యక్రమాలలో పాల్గొనగా,వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేకంగా భోజనాలు,త్రాగునీటి సదుపాయం,మజ్జిగ ప్యాకెట్లు, స్వీట్స్,ఏర్పాటు చేశారు.కార్యక్రమం మొత్తం ఎమ్మెల్యే ఎంజీఆర్ దగ్గరుండి పరిశీలిస్తూ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.పార్టీ శ్రేణుల పట్ల ఎమ్మెల్యే అభిమానాన్ని, అంకితభావాన్ని ఈ ఏర్పాట్లు మరోసారి చాటిచెప్పాయని నాయకులు పేర్కొన్నారు.కార్యకర్తల సౌకర్యార్థం చేసిన ఈ ప్రత్యేక ఏర్పాట్ల పట్ల పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాలలో నాయకులు, కార్యకర్తలు,యువత, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ కార్యక్రమాలకు హాజరు

**అయి నూతన వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**




**కోవెలకుంట్ల :మే =28 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గంలోని పలు వివాహ కార్యక్రమాలకు హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోవెలకుంట్ల మండలంలోని కంపమల్ల గ్రామం వైసీపీ నాయకులు శ్రీరాముల అబ్రహం యొక్క కుమార్తె యగు సుధారాని కోవెలకుంట్ల మండలం కోవెలకుంట్ల టౌన్ గాంధీనగర్ వాస్తవ్యులు మిద్దె ఏసురత్నం గారి ఎకైక పుత్రుడు అబిలాష్ విరువురి అవ్వానం మెరకు గురువారం వీరభద్ర పంక్షన్ హల్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించిన కాటసాని రామిరెడ్డి. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు పోచా శీలా రెడ్డి, చిన్న బాబు, మూరం నర్సిరెడ్డి, చిక్కెపల్లి ప్రసాద్ రెడ్డి,రాంభూపాల్ రెడ్డి,అందె శ్రీనివాస రెడ్డి, సింగారెడ్డి గారి రామనాథరెడ్డి మాజీ సింగల్. విండో అధ్యక్షులు సింగారెడ్డి సుధర్శన్ రెడ్డి ఎస్సీ బాబు శ్రీరాములు అబ్రహాం, శ్రీనివాస నాయక్, దండే మధు బాబు, అలిసేన్,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు

## మండుటెండలు రైతు మార్కెట్ బాధలు..!



**(ప్రజాజ్యోతి,న్యూస్) మే 28** పల్నాడు, మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో, మార్కెట్ రైతులు బగ్గుమంటున్న ఎండలకు విలవిల లాడిపోతున్నారు.తాము పండించిన కూరగాయలకు ఒకపక్క గిట్టుబాటు ధరలేక అల్లాడిపోతుంటే. మరోపక్క భారీ ఎండ తీవ్రతకు సగానికి పైగా కూరగాయలు పాడైపోతున్నాయని. మార్కెట్ రైతులు ఆవేదన చెందుతున్నారు, ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి, తమకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతున్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు.



**కోవెలకుంట్ల:మే=28 ప్రజాజ్యోతి** త్యాగానికి ప్రతిరూపం, భక్తికి నిదర్శనం అయిన ఈ పవిత్ర పండుగ మీ జీవితాల్లో శాంతి, సౌభాగ్యాలు, ఆనందాన్ని నింపాలని కోరుకుంటున్నాను.. సోదరభావం, ప్రేమ, మానవత్వం మరింత బలపడేలా ఈ పర్వదినం మనందరికీ స్ఫూర్తినివ్వాలి. నంద్యాల జిల్లా యస్ సీ యస్ టీ మాణటరింగ్ సభ్యులు బోదనం.బాలనాగన్న.

## వీధిలైట్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి

**సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు**



**రామాపురం మే 28 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్టపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని పాత రామా పురం గ్రామంలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్ర గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు. గ్రామం లోని అనేక వీధుల్లో సరైన వీధిలైట్లు లేకపో వడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు రాత్రి సమయంలో బయటకు వెళ్లేందుకు భయపడే పరిస్థితి ఉందన్నారు. అలాగే డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపైనే నిల్వ ఉండి దుర్వాసనతో పాటు దోమలు పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందన్నారు.తక్షణమే గ్రామంలో అవసరమైన ప్రాంతాల్లో కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో పాటు, మురుగు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టాలని అధికారులను డిమాండ్ చేశారు. ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించడంలో గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రామాపురం మండల సహాయ కార్యదర్శి కే సురేంద్ర, నియోజవర్గ కార్యవర్గ సభ్యులు పి ఆంజనేయులు, సి జగన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఖబరస్తాన్ కు ప్రహరీ గోడ నిర్మించాలి



**బనగానపల్లె( పసపల) ప్రజాజ్యోతి :మే=28** బనగానపల్లె నియోజకవర్గంలోని పసుపల గ్రామ ఖబరస్తాన్‌కు ప్రహరీ గోడ నిర్మించి, భూమి అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పసుపాల గ్రామ ముస్లిం సోదరులు శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి గారిని కలిసి గురువారం వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు పాల్గోన్నారు

# మంచూరు ఆధ్వర్యంలో మహానాడు విజయవంతం





**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 28 (ప్రజా జ్యోతి)** టిడిపి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమం ఈసారి వర్చువల్ విధానంలో జరిపించడం జరిగిందని ఇందులో భాగంగా బద్వేల్ నియోజకవర్గం లో డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గం లో మొత్తం 12 క్లస్టర్లలో ఈ మినీ మహానాడు కార్యక్రమాన్ని రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో నెల్లూరు రోడ్డులోని స్థానిక రాఘవేంద్ర గ్రాండ్ లో రెండు ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేసి మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, అదేవిధంగా మైదుకూరు రోడ్డు లోని చెన్నంపల్లి వద్ద, సిద్ధవటం రోడ్ లోని విద్యానగర్ వద్ద మరియు బొజ్జి రెడ్డి కళ్యాణ మండపంలో పెద్ద ఎత్తున ఆయా క్లస్టర్ ఇన్చార్జిల్ ఆధ్వర్యంలో పెద్ద ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేసి మినీ మహానాడు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని టిడిపి ముఖ్య నేతలు కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి ముఖ్య నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ల పిలుపు మేరకు పెద్దపెద్ద ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేసి మహా నాయకుల ప్రసంగాలను లైవ్ ప్రసారం చేయడం జరిగిందన్నారు. టిడిపి పార్టీ స్థాపించి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల కుటుంబాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని. ప్రతి ఒక్కరికి మేలు చేసే విధంగా తెలుగుదేశం పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.. ఐక్యమత్యంతో పసుపు సైనికులంతా కృషిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ వ్యవస్థకు బంగారు బాట వేసిన ఘనత చంద్రబాబుదే

రాష్ట్ర మంత్రి నిమ్మలవైసిపి ఐదేళ్ల పాలనలో రూ.18 వేల కోట్ల బిల్లులు బకాయిలు

టిడిపికి ముందు టిడిపికి తరువాత చెప్పుకునే విధంగా ఇరిగేషన్ వ్యవస్థకు బాట

రాయలసీమ బిడ్డనని చెప్పుకునే జగన్ సీమకు వెన్నుపోటు టిడిపి హయాంలోనే జలాల ఆదా

హంద్రీనీవా, తుంగభద్ర, శ్రీశైలం, వెలుకొండ పోలవరం తదితర ప్రాజెక్టులకు రూ.

కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రాజెక్టులను గాలికి వదిలివేయడంతో

జలాల వృధా అపార నష్టం రాష్ట్ర అపార నష్టం కోరే ఉన్మాద, విధ్వంస గొడ్డల పార్టీని శాశ్వత సమాధి చేయాలి

అద్భుత రీతిలో ప్రసంగించిన మంత్రి రామానాయుడు చప్పట్లతో అభినందనలు తెలిపిన తెలుగు తమ్ముళ్లు





**పోడూరు, (ప్రజాజ్యోతి) , మే- 28:** జలంతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని సత్యాన్ని గ్రహించి జల ప్రగతి తెలుగుదేశం పార్టీకి ముందు తెలుగుదేశం పార్టీ తర్వాత అనే చరిత్రను చూసే విధంగా ఇరిగేషన్ వ్యవస్థకు బంగారు బాటలు వేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని రాష్ట్ర జలవనురుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మహానాడు ప్రసంగం ద్వారా స్క్రీన్ పై వేడంగిలో పోడూరు మండల కొమ్ముచిక్కాల, వేడంగి, జిన్నూరు మట్టపర్రు, అప్పన్నచెరువు, పెనుమదం, వద్దుపర్రు, రావిపాడు గ్రామాలకు సంబంధించి మినీ మహానాడు వేడంగిలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు గురువారం వీక్షించారు. అధిక ప్రాధాన్యత కలిగిన ఇరిగేషన్ మంత్రి బాధ్యతలను కొనసాగిస్తున్నాయన కూటమి ప్రభుత్వంలో చేసిన పనులు తీరుపై అద్భుత ప్రసంగానికి తెలుగు తమ్ముళ్లు చప్పట్లతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రసంగం ద్వారా ఆయన మాట్లాడుతూ జలమే జీవనానికి ఆధారమని అన్న ఎన్టీఆర్ నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు టిడిపి పాలనలో తనదైన ముద్ర వేశారన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో 18 వేల కోట్ల బిల్లుల బకాయిలను వారసత్వంగా ఇస్తే ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకుంటూనే హంద్రీనీవా ప్రాజెక్టును ఐదేళ్లలో పట్టించుకోకపోతే ఒక్క ఏడాదిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు 727 కిలోమీటర్ల మేర కృష్ణా జలాలను తీసుకువెళ్లిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది అన్నారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకునే గొడ్డలి పార్టీ నాయకుడు జగన్ రాయలసీమకు ప్రధానమైన తుంగభద్ర ప్రాజెక్టుపై నిర్లక్ష్యం వహిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు 33 గేట్లు ఏర్పాటు చేసి 80 టీఎంసీల నీటిని కాపాడుకున్న పరిస్థితి నెలకుందన్నారు. రాయలసీమకు నీరందించే శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు గురైతే ఐదేళ్లలో పట్టించుకోకపోతే రూ.203 కోట్ల వ్యయంతో మరమ్మత్తులు చేస్తున్నామన్నారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం వెలుకొండ ప్రాజెక్ట్ గాలికి వదిలేస్తే రెండేళ్ల పాలనలో రూ. 2,500 కోట్లు ఖర్చుపెట్టి 2026 కు పూర్తి చేయనున్నామన్నందుకు గర్వపడుతున్నామన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్ట్ 72 శాతం పనులు పూర్తి చేస్తే ఐదేళ్లలో పట్టించుకోకుండా గాలికి వదిలేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.1500 కోట్లతో పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులు పూర్తి చేసి ఉత్తరాంధ్ర అనకాపల్లి వరకు నీటిని తీసుకువెళ్లేలా పనులు చేస్తున్నామన్నారు. ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్టు భూములందించిన నిర్వాసితులకు ఒక్క రూపాయి చెల్లించకపోతే చంద్రబాబు రూ. 2,250 కోట్లు అందించమన్నారు. రూ. 1300 కోట్లతో పట్టుసీమ ద్వారా 430 టీఎంసీల నీతి ద్వారా 50 వేల కోట్లు ఆదాయాన్ని సృష్టించమన్నారు. గోదావరి జలాలు వృధాగా 3,000 టీఎంసీలు పోతుంటే నీటిని వృధాను అరికట్టి రాయలసీమకు మళ్లించి పచ్చని సీమగా మార్చే విధంగా, వంశధార, నాగావళి బ్యారేజీ ఏర్పాటుతో నదుల అనుసంధానం చేసి నీటిని సంరక్షించి రాష్ట్ర ప్రగతికి తోడ్పడే విధంగా చంద్రబాబు బాటలు వేస్తుంటే వైసీపీ నాయకులు నీటికి బదులుగా రక్తాన్ని, సంపద కు బదులుగా నాశనాన్ని, నిర్మిస్తే కూలుస్తామని, కాపాడితే కడతేరుస్తామని చెబుతున్న ఉన్మాద గొడ్డలి పార్టీకి శాశ్వత సమాధిని పలికి ఇరిగేషన్ కు బంగారు బాట కల్పించే విధంగా ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నానని తన ప్రసంగాన్ని ఆయన ముగించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ డి రత్నరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఎస్. శ్రీనివాసరావు, డీసీ చైర్మన్లు జి.సూర్యనారాయణరాజు, పి. రామభద్రరాజు, జిన్నూరు సొసైటీ అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్, వైస్ చైర్మన్ డి. శ్రీరామ కోటి మోహన్, పి.తులసిరావు, జీకే, కె. సత్యనారాయణ, వై.శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, జి రఘురామకృష్ణంరాజు (రఘు), వేడంగి సొసైటీ అధ్యక్షుడు ఎం.బుజ్జి, కె. మునేంద్రరావు, పెనుమదం సొసైటీ అధ్యక్షుడు కే.ఆంజనేయులు, డి. దొరబాబు, శ్యాంబాబు, జగ్జీవన్ రావు, మోక్షగణపతి, స్వర్ణసింగ్, మాజీ సర్పంచ్ దొమ్మేటి శ్రీను, హరికృష్ణ, వై.వెంకట్రావు, చెప్పల శ్రీనివాస్, మహిళా నాయకురాలు టిడిపి కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతగిరి మహానాడు కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్

నాయకులకు ఘన సన్మానం.



**అనంతగిరి మండలం. మే 28.** ప్రజాజ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో 27.28.తేదీలలోనిర్వహించిన మహానాడు కార్యక్రమం ఘనంగా విజయవంతం కావడంతో మండల పార్టీ నాయకులు శివ. గంగులు పార్టీ సీనియర్ నాయకుడు అనంతగిరి మండల మాజీ జడ్పిటి.సి సమిరెడ్డి గురువులు. సీనియర్ నాయకురాలు తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షురాలు బూర్జలక్ష్మిలు పార్టీకి అందించిన సేవలను గుర్తించి మహానాడు కార్యక్రమంలో సాలువా లుకప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు అభిమానులు పాల్గొన్నారు.

## మహానాడు వేడుకలు ఘనంగా నిర్వహణ



**హిందూపురం ప్రజాజ్యోతి న్యూస్ : మే 28:** అంజి:మహానాడు సందర్భంగా 6వ క్లస్టర్ ఇంచార్జ్ ఎంథీఎస్ ఇందాద్ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలను ప్రత్యేకంగా సత్కరించి శాలువాలు కప్పి చీరలు అందజేశారు మహిళల ఆత్మగౌరవానికి కట్టుబడి ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని నాయకులు పేర్కొన్నారు కార్యక్రమంలో అమన్ యూనిట్ బూత్ వార్డ్ ఇంచార్జులు టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయం సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి



**బుట్టాయగూడెం మే28(ప్రజాజ్యోతి):** ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు పిలుపు నిచ్చారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు మండలంలోని ఆ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. బుట్టాయగూడెం లోని కొమ్ముగూడెం సెంటర్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలుగు జాతికి ఎన్టీఆర్ చేసిన సేవలను,పేదల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలను వారు కొనియాడారు.మండల టిడిపి అధ్యక్షులు మొగపర్తి సోంబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ యంద్రప్రగడ శ్రీనివాస్,ఆలపాటి పాణి కిషోర్, గద్దె అబ్బులు,జారం చాందిని, మనెల్లి బాలు, కుందుల శ్రీను, నల్లూరి కృష్ణ మోహన్, ముళ్ళపూడి మునెంద్ర, పనపల్లి నాగరాజు, మాటూరి ముసలయ్య, కేరం వెంకటేష్, ఉందుర్తి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి మహానాడుకార్యక్రమంలోకర్షణంగా హాజరైన వృద్ధుడు శెట్టివీరస్వామి

**అనంతగిరి మండలం.**



**మే 28. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల కేంద్రమైన అనంతగిరి సామాజికభవనం వద్ద గురువారం నాడు నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి అనంతగిరి నివాసి శెట్టి వీరస్వామి 85.సంవత్సరాల వృద్ధుడు ఎనలేని తెలుగుదేశం పార్టీ అభిమానంతో కార్యక్రమానికి హాజరవడం పార్టీ శ్రేణుల్లో ఆనందం కలిగించింది. ఎందుకు వచ్చావని ప్రజా జ్యోతి దినపత్రిక పలకరించగా స్వర్గీయ నందమూరి తారక రామారావు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులఅభిమానముతో వచ్చానని సమాధానం ఇచ్చారు. 85.సంవత్సరాల వీరాస్వామి కార్యక్రమంలో ఆకర్షణంగా నిలిచారు.

## టి.డి.పి పార్టీలోకి చేరిన వైయస్సార్ పార్టీ కార్యకర్తలు.



**అనంతగిరి మండలం. మే 28. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గుమ్మకోట పంచాయతీ కొత్తపేట గ్రామానికి చెందిన గమ్మెల పొట్టిదొర. సుల్లి గంగులు. గుమ్మ కోట పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొర్ర సోములు పార్టీ అధ్యక్షుడు భీమరాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు పార్టీలో చేరిన కార్యకర్తలకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బూర్జలక్ష్మి. శివ గంగులు తదితర నాయకులు మహానాడు కార్యక్రమంలోమర్యాదపూర్వకంగా ఆహ్వానించి పార్టీ కండువాలు వేశారు.

# తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు ఎన్టీఆర్






**మహానాడులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు**

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**తాళ్లపూడి, మే 28, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి లో మండలం లో చివరిరోజు మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన పార్టీ శ్రేణులుమహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103 వ జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు,ఆంధ్ర షుగర్స్ జేఎండి టిడిపి సీనియర్ నాయకులు పెండ్యాల అచ్చిబాబు నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సీనియర్ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు .ఇటీవల కాలంలో మృతి చెందిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు కొద్దిసేపు మౌనం పాటిస్తూ తమ సంతాపాన్ని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, అచ్చిబాబు మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారం సాధించిన ఘనత ఒక్క ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు.బడుగు బలహీన వర్గాలు, మహిళలు, రైతుల కోసం పుట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని అన్నారు.అన్న ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. మహానాడు కార్యక్రమం పార్టీకి దిశానిర్దేశం చేసే మహత్తర వేదిక అని ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం, పాలన పట్ల ఆయన నిబద్ధత పేదలు, అణగారిన వర్గాలకు గౌరవం తెచ్చిందన్నారు. ఆయన జీవితం, ఆదర్శాలు అపారమైన స్ఫూర్తినిస్తాయని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీఏ ప్రభుత్వం, ఎన్టీఆర్ ప్రజల కోసం కన్న కలలను సాకారం చేసేందుకు కట్టుబడి ఉందన్నారు. వందలాది అభిమానులు టిడిపి నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది. తెలుగు సినిమాని, రాజకీయాలను మలుపు తిప్పిన మహానుభావుడు అని అలాగే ఆనాడు ఆయన ప్రవేశపెట్టిన పేదలకు కూడు, గూడు ,గుడ్డ – ఈ స్ఫూర్తితోనే నేటి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని నేతలు అన్నారు ఈ కార్యక్రమంలో భారీగా పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ ఆశయాలే పార్టీకి మార్గదర్శకం







**– ఆయన బాటలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి**

**– భవిష్యత్ కార్యాచరణకు మహానాడు బృహత్కర కార్యక్రమం**

**– పార్టీ బలోపేతం , ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**– ప్రభుత్వ ఆశయాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకువెళ్లాలి**

**– రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు**

**పెనమలూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పెనమలూరు నియోజకవర్గం పరిధిలో ఉయ్యూరు టౌన్‌లోని కాపు కళ్యాణమండపంలో క్లస్టర్--9, ఉయ్యూరు రూరల్‌లోని విఘ్నేశ్వర.కళ్యాణమండపంలో క్లస్టర్--10, ఉప్పులూరు గ్రామంలో క్లస్టర్--8, అలాగే ఈడుపుగల్లు మండలంలోని సీతారామ గార్డెన్స్‌లో క్లస్టర్--7 ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు..వీటితోపాటు కానూరు ప్రాంతంలో అన్నేరాం తులసి ఫంక్షన్ హాల్ లో టిడిపి క్లస్టర్ 2 ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు , నియోజకవర్గ యువనాయకులు బోడే వెంకట రామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ మహానాడు అనేది కేవలం పార్టీ సమావేశం కాదని ,తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ప్రజల ఆశయాలను ,పార్టీ సిద్ధాంతాలను ,భవిష్యత్ కార్యాచరణను వివరించే ప్రజా వేదిక అని పేర్కొన్నారు. సంక్షేమం ,అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.పార్టీ బలోపేతం, ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను ప్రజల్లోకి కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ తీసుకువెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమాలలో క్లస్టర్ ఇంచార్జిలు వేమూరి శ్రీను , కునపరెడ్డి వాసు , అన్నె దానయ్య , దేవినేని రాజా , కో-ఇంచార్జిలు చలపతి మణికంఠ , కొండ ప్రవీణ్ , రంజిత్ కుమార్ , పులి శ్రీనివాస్ రావు ,టౌన్, గ్రామ, మండల స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# ఘనంగా ముగిసిన మహానాడు





**దువ్వూరు,మే 28 (ప్రజా జ్యోతి)** దువ్వూరు మండలంలో గత రెండు రోజులుగా మహానాడు అత్యంత వైభవంగా జరిగాయి.యుగ పురుషుడు ఎన్టీఆర్ జయంతి వేడుకలు మరియు మహానాడు ఉత్సవాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా, బ్రహ్మాండంగా గురువారం ముగిశాయి.క్లస్టర్-1, క్లస్టర్ -2 పరిధిలో జరిగిన ఈ మహానాడు వేడుకల చివరి రోజు కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ ఎత్తున, జనసందోహంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణా రెడ్డి,పట్టణ అధ్యక్షులు పాపనేని రాంబాబు, క్లస్టర్లు ఇంచార్జ్ లు కారపు రెడ్డి సంజీవ రెడ్డి, ప్రతాప్ నాయుడు మరియు తెదేపా నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలపై రైతన్నల ఆగ్రహం.. కంబదూరు సబ్‌స్టేషన్ ముట్టడి!

**లైన్మెన్ లేదు.. హెల్పర్ లేదు.. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై రైతుల ధర్నా**





**కంబదూరు మే 28: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలు గురువారం కంబదూరు మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. గత వారం రోజులుగా సరైన సమయంలో విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కల్లబొల్లి మాటలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్ కోతల కారణంగా లక్షలాది రూపాయల నష్టం వాటిల్లిందని వాపోయారు. ముఖ్యంగా టమోటా సాగు కోసం నర్సరీ మొక్కలు తీసుకెళ్లినా కరెంట్ లేక నీరు అందించలేక మొక్కలు ఎండిపోతున్నాయని తెలిపారు. వాట్సాప్ గ్రూపుల్లో మాత్రం "ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు కరెంట్ ఉంటుంది" అని సమాచారం ఇస్తున్నారని, కానీ తోటలకు వెళ్లి మోటార్లు ఆన్ చేస్తే కరెంట్ లేకపోతోందని రైతులు ఆరోపించారు. వారంలో ఒక్కపూట మాత్రమే విద్యుత్ వచ్చిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. హైస్కూల్ పరిధిలోని తోటలకు సంబంధించిన సుమారు 20 డీపీల రైతులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదన్నారు. గ్రామంలో లైన్మెన్, హెల్పర్ కూడా లేకపోవడంతో సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. అధికారుల వద్దకు వెళ్లాలంటే భయంగా ఉందని, కొంతమంది అధికారులు రైతులతో అనుచితంగా ప్రవర్తిస్తూ అవమానకరంగా మాట్లాడుతున్నారని రైతులు ఆరోపించారు. "దేశానికి అన్నం పెట్టే రైతన్న అడుగడుగునా అవమానాలు ఎదుర్కొంటున్నాడు. మేము పండించకపోతే మీ నోట్లో అన్నం ఎలా పడుతుంది?" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం కావడంతో ఎక్కడైనా వైర్లు తెగిపోయాయేమోనని భావించామని, కానీ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు విమర్శించారు.విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఏడీ డిఈ రైతులతో నేరుగా ఫోన్లో మాట్లాడి, సరైన సమయంలో విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్సై లోకేష్ కుమార్ అక్కడికి చేరుకుని రైతులతో చర్చలు జరపడంతో రైతులు తమ ధర్నాను విరమించారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్

బ్రహ్మంగారిమఠం–



**ప్రజా జ్యోతి మే 28:** మండలంలోని సోమిరెడ్డిపల్లి, రాజుపేట, గుండాపురం, భకరాపేట లోముస్లిం సోదరులు త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగను గురువారం అత్యంత భక్తిశ్రద్ధల తో జరుపుకున్నారు.ఉదయం నుంచే ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి,సుగంధ ద్రవ్యాలు అద్దుకుని పట్టణంలోని ఈద్గా మైదానానికి భారీగా చేరుకొని ?ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో ముస్లింలు ఏకధాటిగా కూర్చుని అల్లాహ్‌ను స్మరిస్తూ నమాజ్ చేశారు.ఈ సందర్భంగా మత గురువులు (ఇమామ్) బక్రీద్ పండుగ విశిష్టతను,హజరత్ ఇబ్రహీం త్యాగాన్ని కొనియాడుతూ ప్రవచనాలు వినిపించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వాలతో మెలగాలని, పేదలకు సహాయం చేయడమే పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమని పిలుపునిచ్చారు.?ప్రపంచవ్యాప్తంగా శాంతి విలసిల్లాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో దేశం సుభిక్షంగా ఉండాలని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు ప్రత్యేక దువా (ప్రార్థన) చేశారు.?నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కులమతాలకు అతీతంగా స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,హిందూ బంధువులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడం ఇక్కడి మతసామరస్యానికి అద్దం పట్టింది.ప్రత్యేక ప్రార్థనల తర్వాత ?ఇంటికి చేరుకున్న ముస్లింలు సాంప్రదాయబద్ధంగా అల్లాహ్ పేరిట కుర్బానీ ఇచ్చి మూడు భాగాలుగా విభజించి ఒక భాగాన్ని పేదలకు,మరో భాగాన్ని బంధుమిత్రులకు పంపిణీ చేసి, మిగిలిన భాగాన్ని తమ కుటుంబం కోసం ఉంచుకుంటూ త్యాగ నిరతిని చాటుకున్నారు.పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.

## పేదల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం నామా సురేంద్ర కుమార్

కొండబాబు సారధ్యంలో గ్రామంలో అభివృద్ధి



**తాళ్లపూడి, మే 28, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నామా సురేంద్ర కుమార్, సిద్ధన రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి స్వీట్స్ పంచి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సురేంద్ర కుమార్ మాట్లాడుతూ.తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని,మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.సినీ రంగంలోనే కాకుండా రాజకీయాల్లో కూడా చెరగని ముద్ర వేసిన నాయకుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాజకీయాల్లోకి వచ్చిన ఆయన సామాన్య ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని నింపారన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో సొసైటీ అధ్యక్షులు నామా (వెంకటసుబ్బారావు ) కొండబాబు ఆధ్వర్యంలో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి సత్యనారాయణ, చింతపల్లి బుజియ్య, రంగయ్య, అయ్యప్ప పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొందూరు రైల్వే స్టేషన్ లో పట్టుబడ్డ 5 కేజీల గంజాయి

**– ఇద్దరు మహిళలు అరెస్ట్**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు రైల్వే స్టేషన్ నుండి అనుమానాస్పదం గా సంచరిస్తున్న ఇద్దరి మహిళల నుండి పొందూరు పోలీ సులు 5 కేజీల గంజాయి పాకెట్ ను స్వాధీనం చేసుకు న్నారు. గురువారం జె.ఆర్ పురం సి. ఐ అవతారం ,ఎస్.ఐ వి సత్యన్నారాయణ పట్టుబడ్డ మహిళలతో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. సి. ఐ అవతారం అందించిన సమాచారం మేరకు ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సిబ్బంది తో ఎస్. ఐ సత్యన్నారాయణ గురువారం మధ్యాహ్నం రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు. స్టేషన్ లో అనుమానితంగా సంచరిస్తున్న మహారాష్ట్రకు చెందిన మంగళ దీపికా జాదూ ,మనోబై సంపత్తి లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న సామాన్లను పరిశీలించగా సుమారు 5 కేజీల గంజాయి బయటపడింది. మహిళలను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా పొట్టకూటి కోసం ఇద్దరు మహిళలు ఒరిస్సా రాష్ట్రం ఛత్రపూర్ లో రాజేష్ అనే వ్యక్తి వద్ద రూ. 25 వేలకు 5 కేజీల గంజాయి కొనుగోలు చేశారు. గంజాయి తో సొంత రాష్ట్రం మహారాష్ట్రకు చేరుకునేందుకు శ్రీకాకుళం కోణార్క్ ఎక్స్ప్రెస్ ఎక్కాల్సి ఉంది. పొరపాటున శ్రీకాకుళం అనుకుని పొందూరు లో రైలు దిగిపోయారు. సమాచారం రావడంతో పోలీసులకు ఇద్దరు మహిళలు పట్టుబడ్డారు. పొందూరు డీ.టి రాధాకృష్ణ ,వి.ఆర్వో ల సమక్షంలో పట్టుబడ్డ మహిళలను పొందూరు పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి వారిని అరెస్ట్ చేశారు. గంజాయి పట్టుకున్న ఎస్. ఐ ను సి. ఐ అవతారం అభినందించారు.

# త్యాగం,దాన గుణానికి ప్రతీక బక్రీద్ పండుగ





**హోళగుంద లో ఘనంగా బక్రీద్ పండుగ**

**ఈద్గాలో ప్రత్యేక నమాజు చేసిన ముస్లింలు**

**హోళగుంద, మే 28, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రమైన హోళగుంద లో గురువారం ముస్లిం సోదరులు, సోదరీ మణులు, పిల్లలు, అందరూ బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. జమైతే అహలెహదీస్ మత పెద్దల ఆధ్వర్యంలో స్థానిక పెద్ద మసీదు నుంచి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో అల్లాహ్ ను ప్రార్థిస్తూ ఈద్గాకు చేరుకున్నారు. ఈద్గాలో మౌల్వి హబీబుల్లా బక్రీద్ నమాజును జరిపారు. ముస్లిం ఉద్దేశించి మౌల్వి సమీఉల్ల ప్రసంగిస్తూ దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగబలిదానలను ముస్లిం సోదరులు జీవితంలో స్మరించుకోవాలని కోరారు. ఇబ్రహీం కుమారుడు ఇస్మాయిల్ బలిదానానికి బలి ఇవ్వడానికి సిద్ధమవుగా అన్న ఇబ్రహీం త్యాగనిరతిని నేర్చుకుని మేకను బలిదానంగా చేశాడని అన్నారు. ముస్లిం సోదరులతో పాటు ప్రజలందరూ తల్లిదండ్రులను ఆదరించాలని మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చినప్పుడే జన్మం సార్థకమవుతుందని పేర్కొన్నారు. యువత సెల్ఫోన్లో అశ్లీల చిత్రాలను చూసి చెడిపోవద్దని యువత పై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి నడవడికలతో జీవించేలా చూడాలని ఉపదేశించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రుల పట్ల విధేయులుగా ఉండాలని అన్నారు. నవ సమాజం, మంచి సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ఉపదేశించారు. అందరూ నమాజ్ చేసి దైవ భక్తితో ఉండాలని ఇతరుల పట్ల గౌరవభావంతో కలిసి మెలిసి ఉండాలని కోరారు. ప్రపంచ శాంతి, ఆరోగ్యం, వర్షం సమృద్ధిగా కురువాలని పాడిపంటలు కళకళలాడాలని మౌల్వీలు ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈద్ ముబారక్ ఈద్ ముబారక్ అంటూ హిందూ ముస్లిం సోదరులకు ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అహలే సున్నతులు జమాత్, దూదేకుల సంఘం ఆధ్వర్యంలో ఆయా ఈదాలకు ముస్లిం సోదరులు పురవీధుల్లో అల్లాను ప్రార్థించి నమాజ్ చేశారు. సీఐ రవిశంకర్ రెడ్డి, ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు.మండల పరిధిలోని ఎల్లార్తి, గజ్జహళ్లి, ఇంగలదహాల్, వందవాగలి, సులువాయి, హెబ్బటం, నెరనికి,ముద్దటమాగి గ్రామాల ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరిపారు. బక్రీద్ పండుగలో ముస్లిం మత పెద్దలు, మౌల్వీలు, ఇమామ్లు,మౌజన్లు, మహిళలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మహానాడు వేదికగా ముస్లిం మైనారిటీల ఆత్మీయ సత్కారం




**తెదేపా సీనియర్ నాయకులను సన్మానించిన**

**టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ అబ్దుల్ సుబాన్**

**హోళగుంద, మే 28, ప్రజా జ్యోతి న్యూస్ –** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమం సందర్భంగా
మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. పవిత్ర బక్రీద్ పండుగను పురస్కరించుకుని, పార్టీ ముస్లిం మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో గురువారం మహానాడు వేదికగా సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్ నేతృత్వంలో ముస్లిం మైనారిటీ సోదరులంతా ఏకమై పార్టీ బలోపేతానికి, నిరంతరం ప్రజాసేవలో శ్రమిస్తున్న ముఖ్య నాయకులకు కృతజ్ఞతా పూర్వకంగా ఈ సత్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

**నేతలకు ఘన సన్మానం**

ఈ సందర్భంగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పలువురు ముఖ్య నాయకులను ముస్లిం మైనారిటీ నాయకులు శాలువాలు కప్పి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, సీనియర్ నాయకులు.ాజా పంపన్న గౌడ్, శేషగిరి,మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్,మైనార్టీ సీనియర్ నాయకులు. బి. అబ్దుల్లా సాబ్,క్లస్టర్ 2 ఇంచార్జ్ వీరేంద్ర లకు ఘనంగా సన్మానించారు.

**ముస్లిం మైనారిటీల అండ టిడిపికే: అబ్దుల్ సుబాన్**

ఈ సందర్భంగా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. పవిత్ర బక్రీద్ పండుగ వేళ మహానాడు వేదికపై మన పెద్దలను, నాయకులను గౌరవించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి మైనారిటీలు మరింత ఉత్సాహంతో పని చేస్తారని స్పష్టం చేశారు. సన్మానం అందుకున్న నేతలు మైనారిటీ సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజల్లో ఉంటామని హామీ ఇచ్చారు.

**పెద్ద ఎత్తున తరలివచ్చిన యువత**

ఈ ఆత్మీయ సత్కార కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ ప్రముఖులు, పార్టీ మైనారిటీ సెల్ నాయకులు, మరియు మండల పరిధిలోని ముస్లిం యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

# ద్వితీయం.. అద్వితీయం..!




**టిడిపి వీరాభిమాని శ్రీను పుట్టినరోజు వేడుకలు**

**వేడంగి మినీ మహానాడులో కేక్ కటింగ్ చేసిన జిన్నూరు మాజీ ఉపసర్పంచి శ్రీను**

**పోడూరు,( ప్రజాజ్యోతి), మే –28:**
25 ఏళ్ల సీనియర్ కార్యకర్త, మాజీ ఉప సర్పంచి యలకల శ్రీనివాస్ పాలకొల్లు నియోజకవర్గం పోడూరు మండలం జిన్నూరు నరసరాజునగర్ చెందిన (తెలుగుదేశం పార్టీ)టిడివి వీరాభిమాని ఒకరు. టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) మహనీయుడు మరొకరు. వీరు ఇద్దరైనా( ద్వితీయం).. వీరి పుట్టినరోజు ఒకటి కావడం ( అద్వితీయం) విశేషం. ప్రతి ఏటా ఆ అభిమాని పుట్టినరోజు వేడుకలు జున్నూరు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి నిర్వహిస్తుంటారు. ఏడాది మహానాడు సందర్భంగా వాడింగులు నిర్వహించిన వేదిక వద్ద టీడీపీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు అభిమానుల మధ్య ఆయన కేక్ కటింగ్ చేశారు.

**ఇంటి ప్రహర్ గోడ పై తెలుగుదేశం పార్టీ గుర్తు..**

తన ఇంటి ప్రహర్ గోడ పై తెలుగుదేశం పార్టీ గుర్తు వేయించుకునే పార్టీ పట్ల తన హృదయంలో ఉన్న అభిమానం వ్యక్తం చేశారు. ఇంటి ప్రహర్ గోడ పై ఇల్లు, నాగలి, కార్మిక చక్రంతో కూడిన టిడివి గుర్తు ఎంతో ప్రత్యేక ఆకర్షణగా ఉంది. శ్రీనివాను గత పాతికేళ్లుగా టిడివిలో ఉంటున్నారు. ఆయన భార్య యలకల సుజాత వంచాయతీ మాజీ వార్డు మెంబరు. ప్రస్తుతం ఆమె మండల తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలిగా వదవి నిర్వర్తిస్తున్నారు. శ్రీనివాస్, సుజాత దంపతుల అభిమానాన్ని ఇలా ఇంటి ప్రహర్ గోడ పై పార్టీ గుర్తు వేయించే అభిమానాన్ని చాటు కోవడం పట్ల టిడివి నేతలు వారిని అభినందిస్తున్నారు. యలకల శ్రీనివాస్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితర ముఖ్య శ్రేణులకు సువరిచితుడు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మండల టిడివి అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, డి ని ని బి మాజీ డైరెక్టర్ దేవళ్ళ ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు బొక్కా నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీలు పెనుమత్స రామబద్రారాజు, దాసరి రత్నం రాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు జడ్డు సూర్యారావు, పార్టీ జిల్లా నాయకులు భూపతిరాజు సత్యనారాయణ ఎంపీటీసీ భూపతిరాజు నరస్వతి, మాజీ సర్పంచ్ పాలవలన తులసి రావు, దాసరి మిన్నమ్మ, యూత్ నాయకులు గిరి గి గోపాలకృష్ణ. ఏఎంసీ మాజీ డైరెక్టర్ కుక్కల సత్యనారాయణ, జిల్లా నాయకులు గుబ్బల శ్రీరామ్, పార్లమెంటరీ జిల్లా తెలుగు యువత కార్యదర్శి నంకు నుబ్రమణ్యం, వంచాయతీ వార్డు సభ్యులు రెడ్డి వుష్పవతి, తారక రామారావు, గండేటి చంద్రశేఖర్ తదితరులు శ్రీనివాస్, నుజాత దంపతులకు ఈ సందర్భంగా అభినందించారు.

## అనంతగిరి మహానాడు లోనినాదాలతో ఆకర్షణంగా తెలుగుదేశం పార్టీ యువకులు.



**అనంతగిరి మండలం. మే 28.** ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల కేంద్రంలో 28.వ తేదీ గురువారం నాడు నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీతెలుగు యువత యువకులు కార్యక్రమానికి ఆకర్షణంగా నిలిచి పలువురు ను ఆకర్షించిన దృశ్యం కనబడుంది. తెలుగు యువత అధ్యక్షుడు శ్యామ్ యువకులను పార్టీ పరంగా ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

## శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** వివాహ వార్షికోత్సవ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు , సుదిష్ణ దంపతులు తమ వివాహ మహోత్సవం సందర్భంగా ఉత్కలాంధ్ర ఆరాధ్య దైవంగా ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

## చింతూరులో ఘనంగా ఎన్. టి. ఆర్. 103 వ జయంతి.



**చింతూరు మే 28ప్రజాజ్యోతి** తెలుగు దేశం పార్టీ వ్యవసాపకులు మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలను చింతూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహిం చారు. ఎన్టీ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి ఘన నివాళి అర్పించారు. ఎన్. టీ. ఆర్ ఆశ సాధనకోసమం, పెద ప్రజల అభ్యున్నతి కోసం అందరూ కృషి చేయాలని ప్రతి కార్యకర్త పార్టీ ఎదుగుదలను కృషి అని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో మాజి మండల అధ్యక్షులు ఓబిల్లనేని రామారావు చౌదరి, ఇళ్ల చిన్నరెడ్డి, మండల కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు క్లస్టర్ ఇంచార్జి నరసింహారావు, పొదిలి రామారావు, ముత్యాల శ్రీరామ్ ముత్యాల భవాని , మంగవేణి, జానీ, సురేష్, ప్రసంగి, సోడే శ్రీను, సల్మాన్ రాజు, సాయిబాబా,కట్ట శంకర్, సత్యవతి, రాములమ్మ,ఫాతిమా శాంతా, అప్పలరాజు, నూకచారి, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వర్చువల్ హైబ్రిడ్ మహానాడు కార్యక్రమానికి పదిలక్షల భారీ విరాళం.




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వర్చువల్ హైబ్రిడ్ మహానాడు కార్యక్రమానికి రూ.10,00,000/- లక్షల విరాళం అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్. పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వర్చువల్ హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ పది లక్షలు రూపాయల చెక్కును పార్టీ నాయకత్వానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని, పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పేర్కొన్నారు. మహానాడు కార్యక్రమం పార్టీకి దిశానిర్దేశం చేసే వేదికగా నిలుస్తుందని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

# జీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మహానాడు వేడుకలు




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 28 (ప్రజా జ్యోతి)** టిడిపి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమం ఈసారి వర్చువల్ విధానంలో జరిపించడం జరిగిందని ఇందులో భాగంగా బద్వేల్ నియోజకవర్గం లో డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గం లో మొత్తం 12 క్లస్టర్లలో ఈ మినీ మహానాడు కార్యక్రమాన్ని రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో చెన్నంపల్లి వద్ద, జీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మహానాడు వేడుకలను రెండు రోజులు పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని టిడిపి ముఖ్య నేతలు కార్యకర్తలతో కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ల పిలుపు మేరకు పెద్దపెద్ద ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేసి మహా నాయకుల ప్రసంగాలను లైవ్ ప్రసారం చేయడం జరిగిందన్నారు. టిడిపి పార్టీ స్థాపించి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల కుటుంబాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని. ప్రతి ఒక్కరికి మేలు చేసే విధంగా తెలుగుదేశం పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.. ఐక్యమత్యంతో పసుపు సైనికులంతా కృషిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నంపల్లి యువత, టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ముస్లీం సోదరులను కలిసి ఆత్మీయ అలింగనం చేసుకొని

ఈద్ ముబారక్ తెలిపిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె :మే=28 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం వైఎస్సార్సీపీ కార్యాలయం నందు ముస్లిం సోదరులను కలిసి ఆత్మీయ ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలిపిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు అల్లాహ్ కరుణ, దయ, ఆశీర్వాదాలు మీ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ...ఈ పవిత్రమైన బక్రీద్ పండుగ మీ జీవితంలో సంతోషం శాంతి ఆరోగ్యం ఐశ్వర్యం నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈద్ ముబారక్! బనగానపల్లె నియోజకవర్గం ముస్లిం సోదరీ ,సోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి.

# టిడిపి మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ క్యాంప్ కార్యాలయంలో ఉత్సహం నింపగా పసుపు పండగ



**గుంతకల్లు మే 28 (ప్రజా జ్యోతి):** మహానాడు – 2026 కార్యక్రమం హైబ్రిడ్ విధానం లో నిర్వహిస్తున్న 44వ వసంతాల మహోత్సవ కార్యక్రమం గుంతకల్లు టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్ క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన స్క్రీన్ లపై మహానాడు కార్యక్రమం ను టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి జితేందర్ గౌడ్ ఉత్సహంగా విక్షీంచారు. క్యాంప్ కార్యాలయం ప్రాంతంలో పండుగ వాతావరణం కనిపించింది... ముందుగా ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ మరియు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్,తెదేపా సీనియర్ నేత హరినాథ్ గౌడ్, యువనేతలు పవన్ గౌడ్, అనిల్ గౌడ్, ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతు తెలుగు ఖ్యాతి ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అన్నగారు అని కొనియాడారు. ఆయన తెచ్చిన సంస్కరణలు ఇప్పటి కీ ప్రజల గుండెల్లో నిలిచాయ ని, అదేవిధంగా ఎన్టీఆర్ ఆశయలను అన్నగారి బాటలోనే అధినేత చంద్రబాబు రాష్ట్రము విడిపోయినపుడు ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ముఖ్యమంత్రి హోదాలో అనుసరించిన విధి విధానాలు రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపించారని.అలాగే యువనేత లోకేష్ బాబు చంద్రబాబు అడుగుజాడల్లో నూతన ఉత్సాహంతో అభి వృద్ధి పథంలో నడుస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజు ల్లో తెలుగుదేశం పార్టీకి అండ గా ఉంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గుంతకల్లు నియోజకవర్గంలోని పలువురు తెదేపా నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రుల ఆత్మ గౌరవం తెలుగు జాతి ముద్దుబిడ్డ....

పేద ప్రజల సంక్షేమ నాయకుడు ఎన్టీఆర్
ఎండి జమాల్ ఖాన్



**చింతూరు మే 28ప్రజాజ్యోతి** ఆంధ్రుల ఆత్మ గౌరవం అంటేనే నందమూరి తారక రామారావు అని ఎండి జమాల్ ఖాన్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు చింతూరు మండలం నిమ్మలగూడెంలో జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. . తోలుత చింతూరులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేశారు . జెకె సిటీ మీటింగ్ హాల్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ దేశ రాజకీయాలలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు ఇచ్చిన తరువాత మార్పు మొదలైందని తెలిపారు. సీఎం చంద్రబాబు తీసుకువచ్చిన ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌లు మహిళల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వెల్లడించారు. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు తీసుకువస్తే కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని మండిపడ్డారు. బిల్లుతో సంబంధం లేకుండా టీడీపీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కలిపిస్తూ తీర్మానం చేశార న్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అన్న ఎన్టీఆర్అని . మారుమూల గ్రామం నుంచి వచ్చి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని.. సినిమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ బిరుదును పొందారన్నారు. ఎన్టీఆర్ 1982లో టీడీపీ పార్టీని స్థాపించారని.. 100 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించి విజయం సాధించారని తెలిపారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ముందుకు వెళ్లారన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్నారని, మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని తెలిపారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో ఏపీ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తోందన్నారు. కార్యకర్తల కోసం లోకేశ్ సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారన్నారు. హైబ్రిడ్ విధానంలో మహానాడు దిగ్విజయంగా జరుగుతోందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను, సిద్ధాం తాలను ముందుకు తీసుకె ళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమండల టిడిపి నాయకులు, ఇలా చిన్నారెడ్డి, ఎం వెంకట ేశ్వ రరావు, రామారావు, ము త్యాల శ్రీరామ్, శ్రీరామ్ మూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ నరసింహారావు, సురేష్(యస్ టి డి), మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు,రియాజ్,మహిళా నాయకులు మంగ వేణి, సావిత్రి,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ పథకం నాలుగవ బ్యాచ్‌కు శ్రీకారం




"సురక్షిత ఆహారం -- పోషక భవిష్యత్తు" పై స్మార్ట్ కిచెన్ శిక్షణ ప్రారంభం

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి, మే 28:** కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నాలుగవ బ్యాచ్‌లో భాగంగా "స్మార్ట్ కిచెన్ మేనేజ్‌మెంట్" పై మూడు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. "సురక్షిత ఆహారం -- పోషక భవిష్యత్తు" అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ శిక్షణలో విద్యార్థులకు పరిశు భ్రమైన, సురక్షితమైన మరియు పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంలో వంట సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని నిపుణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని శాస్త్రవేత్త డా. యస్. ప్రశాంతి నిర్వహించారు. వైఎస్సార్ కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వంటవారు, సహాయకులు మరియు కిచెన్ మేనేజర్లు కలిపి మొత్తం 30 మంది ఈ శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణ మొదటి రోజు భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, వంటగది పరిశుభ్రత, వంటకు ముందు ముడి పదార్థాలను శుభ్రపరిచే సరైన పద్ధతులు, అలాగే పోషక విలువలు కోల్పోకుండా కూరగాయలను శాస్త్రీయ విధానాల్లో కట్ చేసే పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించారు. పరిశుభ్రత మరియు సరైన వంట విధానాలు ఆహారంలోని పోషకాలను కాపాడటంలో ఎంత ముఖ్యమో వివరించారు. అదేవిధంగా పాల్గొనేవారికి శిక్షణ ప్రారంభానికి ముందు ప్రీ-టెస్ట్ నిర్వహించారు. మరింత ప్రాయోగిక అవగాహన కోసం ముడి పదార్థాల శుభ్రపరిచే విధానం మరియు కూరగాయల కటింగ్‌పై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులకు మరింత నాణ్యమైన, సురక్షితమైన మరియు పోషకాహారంతో కూడిన భోజనం అందించేందుకు వంట సిబ్బంది నైపుణ్యాలు మెరుగుపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డా. యస్. ప్రశాంతి మరియు రీసెర్చ్ అసిస్టెంట్ ఎం. జాంబవి పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్




**బనగానపల్లె :మే =28 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణంలో అవుకు రోడ్డు ఎస్సార్ బీస్ ఈద్గా.త్యాగం,ప్రేమ,సోదరభావ సందేశాన్ని చాటే ఈ పవిత్ర బక్రీదు పర్వదినం మీ జీవితంలో ఆనందం, శాంతి, ఆరోగ్యం నింపాలని మనస్ఫూర్తి ఏం పేద బక్రీద్ పండుగని షాహిదుల్లా మౌలానా అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని బనగానపల్లె పట్టణంలోని ఈద్గా ప్రాంగణంలో భారీగా ముస్లిం సోదరులు పాల్గొని నమాజ్ చేశారు. ఈ సందర్భంగా షాహిదుల్లా మౌలానామాట్లాడుతూ కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో బక్రీదు జరుపుకోవాలని జరుపుకునే పండుగ బక్రీద్ అని అల్లాహ్ ఆజ్ఞ మేరకు ప్రవక్త ఇబ్రహీం తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధమైన సంఘటననుస్మరించుకుంటూ ఈ ప్రత్యేక దినాన్ని జరుపుకోవడం ఆచారమని చివరికి అల్లాహ్ వారి భక్తిని పరీక్షించి ఆశీర్వదించాడనే విశ్వాసం ఉంది. త్యాగ గుణాన్ని ప్రపంచానికి తెలియచెప్పిన ఈ విశిష్ట దినం నాడు అల్లాహ్ కరుణ మీ పైనా, మీ కుటుంబం పైనా ఉంటుందని అన్నారు. తమ పూర్వికుల పేరిట చాలామంది కురుబాని ఇచ్చి మాంసాన్ని బంధువులు పేదలకు పంచి పెట్టడం ఆనవాయితీ అని అన్నారు. ఎక్కువ శాతం పేదవాళ్లకు మాంసం ని అందజేయాలని అన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మబ్బులు మూలాన సహిద్ భాయ్ అబ్దుల్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన




**గుంతకల్లు మే 22 (ప్రజా జ్యోతి):** గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించు కొని రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేష న్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో దాదాపు 180 మంది రక్తదానం చేసి మానవత్వం చాటారు. ఈ కార్యక్రమంలో కులమత బేధాలు లేకుండా హిందూ సోదరులు కూడా హైదరాబాద్ వాసి గోపరాజు శ్రీనివాసరావు 305 వ సారి, ఆదోని నుంచి నిప్పట్ల రమణ 88వ సారి, ఉరవకొండ నుంచి నిమ్మల వెంకటేష్ 50 వసారి, గిరిధర్, దివాకర్, మనోహర్, మధు, మల్లికార్జున లు పాల్గొని రక్తదానం చేయడము విశేషం. ఈ కార్యక్రమంలో రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ రెహమాన్, ప్రెసిడెంట్ గులాం మహమ్మద్, షఫీ ప్రధాన కార్యదర్శి, వైస్ ప్రెసిడెంట్ చింత దివాకర్ పాల్గొన్నారు.

# హాలహర్విలో మహానాడు పండుగ దిగ్విజయం

## యుగపురుషుడికి నివాళి

## వర్చువల్ పద్ధతిలో వీక్షించిన తెలుగు తమ్ముళ్లు





**హాలహర్వి మండలం ప్రజా జ్యోతి న్యూస్ మే,28:-** ఈ సంవత్సరం డిజిటల్ స్క్రీన్ పై మహానాడు పండుగ సందడి ఇంధన పొదుపును ప్రోత్సహించడంలో భాగంగా ఈసారి మహానాడు కార్యక్రమాన్ని వర్చువల్ పద్ధతులో నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు హాలహర్వి మండల కేంద్రంలోని గురువారం ఎస్ జె యు పి పాఠశాల నందు మహానాడు పండుగను రెండో రోజు దిగ్విజయంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు ,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని ఎస్ జె యు పి పాఠశాల నంద ఆయన చిత్రపటానికి మండల కన్వీనర్ అసుండి శ్రీధర్, క్లస్టర్ ఇన్చార్జి ప్రహ్లాద రెడ్డి అందరి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో యువతరం పార్టీకి ప్రధాన బల ప్రాతిపదికగా మారిందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఇంధన పొదుపు లక్ష్యంతో ప్రతి కార్యకర్త ముంగిటకే మహానాడు లైవ్ ప్రసంగాలను చేర్చడం పార్టీ అభ్యుదయ ఆలోచనకు నిదర్శనమని కొనియాడారు. ఈ మహానాడు వేడుకల్లో భాగంగా, తెలుగుజాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, యుగపురుషుడు శ్రీ నందమూరి తారక రామారావు 103వ జయంతి ఉత్సవాలను కార్యకర్తలు అత్యంత భక్తిశ్రద్ధలతో, పండుగలా ఊహించుకున్నామన్నారు."తెలుగువారి ఆత్మ గౌరవ ప్రతీక – ఎన్టీఆర్"1923 మే 28న కృష్ణాజిల్లా నిమ్మకూరు గ్రామంలో జన్మించిన అన్నగారు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు జాతికి ఒక ప్రత్యేక గుర్తింపును, ఆత్మగౌరవాన్ని తెచ్చిపెట్టారు. కేవలం 9 నెలల వ్యవధిలోనే రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించి, పేద ప్రజల పక్షపాతిగా నిలిచారన్నారు. ఇదే ఉత్సాహంతో సాగిన రెండవ రోజు వేడుకల్లో చింతకుంట సొసైటీ చైర్మన్ గూళ్యం మోకా ప్రకాష్, మాజీ మండల కన్వీనర్ బేవినహాల్ సుధాకర్, కృష్ణం నాయుడు, రమేష్, రాజశేఖర్ స్వామి, హాలహర్వి నరసప్ప, మల్లికార్జున, పూజారి మల్లన్న, అర్ధగేరి బోగట్టి , పచ్చారపల్లి జనార్ధన,కడెమని వీరేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు పరుశు రాం తదితర హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగుజాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్: వెంకట్

**కవిటంలో ఎన్టీఆర్ జయంతి.. మహానాడు వేడుకలు**



**పోడూరు, (ప్రజాజ్యోతి),- మే -28 ::** యుగపురుషుడు.. తెలుగుజాతి కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన తెలుగుజాతి గర్వించదగ్గ మహానేత, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) అని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు. ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకుని అధిష్టానం పిలుపు మేరకు ఆ చంటి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం కవిటం పరశురామిరెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మినీ మహానాడు కార్యక్రమం పండుగలా పోడూరు మండలం పి.పోలవరం, కవిటం, గుమ్మలూరు, జగన్నాధపురం, పండితవిల్లూరు, తూర్పుపాలెం, పోడూరు, మినిమించిలిపాడు 8 గ్రామాల 7 క్లస్టర్లకు సంబంధించి మినీ మహానాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహానాడును విజయవంతంగా చేశారు, డిజిటల్ తెరను ఏర్పాటు చేశారు. విజయవాడ నిర్వహించిన మహానాడు ద్వారా ప్రసారమైన ప్రసంగాలను వీక్షించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్, మండల అధ్యక్షుడు ఆర్.రమేష్ రాజు, ఆచంట నియోజవర్గ క్లస్టర్ ఇంచార్జ్ గణపతినీడి రాంబాబు, కస్టర్ యూనిట్ ఇంచార్జ్ దశిక రామమోహన్రావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రవిరాజు, నాయకులు, జి.అప్పన్నస్వామి,యు. శ్రీనివాసరావు, జి.నరేంద్ర రెడ్డి, ఎన్.శ్రీనివాసరావు, పి.రామకృష్ణ, జి.సూర్యనారాయణ, బి.నాగేశ్వరరావు, జి.సత్యనారాయణ, కె.దుర్గారావు,డి.సూర్యప్రసాద్, కె. సత్యనారాయణ, బి.కాశీ విశ్వనాథ్, బి.సూర్యనారాయణ, డి.పురుషోత్తం, పి. సూర్యనారాయణరాజు, జి.పండు, కె చిన్న, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కంబదూరులో ఘనంగా ముగిసిన తెలుగుదేశం మహానాడు







**"కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు"..**

**మాజీ జడ్పీ విపక్ష నేత కరణం రామ్మోహన్ చౌదరి..**

**కంబదూరు, మే 28:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరులో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఘనంగా ముగిసింది. రెండో రోజు నిర్వహించిన కార్యక్రమంలో కంబదూరు క్లస్టర్ పరిధిలోని పలు గ్రామాల నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మహానాడును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ విపక్ష నేత రామ్మోహన్ చౌదరి,మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. ఏ సమయంలో అయినా కార్యకర్తలకు ఆపద వచ్చినా అండగా నిలబడటమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న చురుకైన కార్యకర్తలను నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. అశేష కార్యకర్తల నడుమ మాజీ జడ్పీ విపక్ష నేత రామ్మోహన్ చౌదరికి ఘనంగా సన్మానించారు వివిధ పదవుల్లో సేవలందిస్తున్న నాయకులు, కార్యకర్తలకు ఘనంగా సన్మానం నిర్వహించారు. మహానాడు కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో గ్రామ కమిటీ అధ్యక్షుడు మారుతి, డీలర్ల అధ్యక్షుడు రఫీ, మారుతి కాన్వెంట్ సురేంద్ర, ఆవుల తిప్పే స్వామి, బిల్లే ప్రభాకర్, అండేపల్లి ముత్యాలన్న, ములకనూరు క్లస్టర్ ఇంచార్జ్ తిమ్మరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరు లో వడగండ్ల వర్షం



**దువ్వూరు, మే 28 (ప్రజా జ్యోతి)** దువ్వూరు మండల పరిధి లోని పలు గ్రామా ల్లో ఉరుములు, మె రుపు లతో గురువారం రాత్రి వడగండ్ల వర్షం కురిసిం ది.రోడ్ల పై, పొలా ల్లో అరబ ెట్టిన శనక్కా యలు వర్షానికి తడవడంతో,దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల మండుతున్న ఎండలతో ఉక్కపోతకు గురైన ప్రజలకు,ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది. వర్షంతో వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలకు ఘన సత్కారం చేసిన ఎమ్మెల్యే ఎంజీ ఆర్





**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన సీనియర్ కార్యకర్తలను మహానాడు చివరి రోజున ఘనంగా సత్కరించారు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా అహర్నిశలు శ్రమించిన కార్యకర్తల సేవలను గుర్తిస్తూ వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, పార్టీ అభివృద్ధిలో సీనియర్ కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు, చంద్రబాబు నాయుడు నాయకత్వం, నారా లోకేష్ యువశక్తి తో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. సీనియర్ కార్యకర్తల అనుభవం యువతకు మార్గదర్శకమని, పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. మహానాడు కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# రామాపురంలో ఘనంగా మహానాడు కార్యక్రమం

**మహానాడువేదికగా పార్టీ శ్రేణులకుది**

**శానిర్దేశం చేసిన మంత్రి మండిపల్లిరాంప్రసాద్ రెడ్డి**



**రామాపురం మే 28 ప్రజా జ్యోతి** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రామాపురంలో ఘనంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన ఢ క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అభివృద్ధి దిశగా చేపడుతున్న కార్యక్రమాలను కార్యకర్తలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.మహానాడు అనేది పార్టీకి పండుగలాంటిదని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మంత్రి గారు పిలుపునిచ్చారు.అలాగే రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత చేరువై సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎంజీఆర్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వాహణ.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.పాతపట్నం** నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు , శ్రీమతి సుదిష్ట గారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేస్తున్న సేవలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని నాయకులు కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మెల్యే దంపతులు ఆయురారోగ్యాలతో, ఆనంద సంతోషాలతో దీర్ఘాయుష్షుతోఉండాలని ఆకాంక్షించారు.

# గొల్లప్రోలులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

## మజ్జిగ పంపిణీ చేసిన టీడీపీ టౌన్ నాయకులు గుండ్ర సుబ్బారావు





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి .బోర శివారెడ్డి.** గొల్లప్రోలు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన మహానాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలు గొల్లప్రోలు పట్టణంలో గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. టీడీపీ టౌన్ నాయకులు గుండ్ర సుబ్బారావు నేతృత్వంలో పార్టీ శ్రేణులు, అభిమానులు ఈ వేడుకలను పండగ వాతావరణంలో నిర్వహించారు.ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు కార్యక్రమంలో భాగంగా గొల్లప్రోలు పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని పూలమాలలతో సుందరంగా అలంకరించారు. గుండ్ర సుబ్బారావు విగ్రహానికి పూలమాలలు వేసి, చేతులు జోడించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడకు చేరుకున్న పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఎన్టీఆర్ అమరహే అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. వేసవి తాపానికి ఉపశమనం చల్లని మజ్జిగ పంపిణీప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో, గుండ్ర సుబ్బారావు సొంత సౌజన్యంతో భారీ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. బాటసారులు, నిరుపేదలు, ఎండనక రేయనక కష్టపడే కార్మికులకు చల్లని మజ్జిగను పంపిణీ చేసి వారి దాహార్తిని తీర్చారు. ఎండలో ప్రయాణిస్తున్న వాహనదారులను సైతం ఆపి మజ్జిగ అందించడం విశేషం. ఈ సేవా కార్యక్రమానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది.

**ఎన్టీఆర్ ఆశయ సాధనే మా లక్ష్యం**

ఈ సందర్భంగా గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని, కోట్లాది మంది నిరుపేదల గుండెల్లో నిలిచిన దేవుడని కొనియాడారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహాల వంటి విప్లవాత్మక పథకాలతో పేదల పక్షపాతిగా ఆయన చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. తెలుగు జాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా, సమాజంలో వెనుకబడిన వర్గాలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ల, నాయకత్వంలో ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం నిరంతరం ప్రజాసేవలో ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

**గొల్లప్రోలులో ఘనంగా రెండో రోజు మహానాడు**

**ముఖ్య అతిథిగా విచ్చేసిన గిరీష్ వర్మ**

గొల్లప్రోలు:స్థానిక తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యాలయం వద్ద రెండో వ రోజు మహానాడు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ నాయకులు గిరీష్ వర్మ విచ్చేశారు.ఈ సందర్భంగా గిరీష్ వర్మ మాట్లాడుతూ.. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహానాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కట్టుబడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యలపై పోరాటాలకు మహానాడు వేదికలు దిశానిర్దేశం చేస్తాయని ఆయన పేర్కొన్నారు.

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు**

ఈ కనువిందుగా జరిగిన జయంతి వేడుకల్లో మరియు మహానాడు, సేవా కార్యక్రమంలో గొల్లప్రోలు పట్టణ, మండల పరిధిలోని స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, యువనాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు మరియు ఎన్టీఆర్ అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**మద్యం, మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాట కమిటీ నివాళులు**

**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి) (పిఠాపురం):** మహిళా శక్తిని గౌరవించి, మద్యపాన నిషేధానికి నడుం బిగించిన మహోన్నత నాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని మద్యం మరియు మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా నాయకులు వేమగిరి తలుపులియ్య కొనియాడారు. గురువారం (28.05.2026) ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కాకినాడ జిల్లా పిఠాపురం మండలం ఉప్పాడ సెంటర్, బంగారమ్మా రావిచెట్టు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి జనవిజ్ఞాన వేదిక, మద్యం మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాట కమిటీ మరియు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వేమగిరి తలుపులియ్య మాట్లాడుతూ.. ఒక్క కలం పోటుతో మద్యపానాన్ని రద్దు చేసి, మహిళల కన్నీళ్లను తుడిచిన ప్రజానేత ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. మద్యాన్ని ఆదాయ వనరుగా చూడకుండా, ప్రజల ఆరోగ్యం కోసమే పూర్తిగా నిషేధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయాలు, స్ఫూర్తి ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజల తరఫున ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అమర్ రహే, జోహార్ ఎన్టీఆర్ అంటూ నాయకులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మద్యం మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార కమిటీ ప్రధాన కన్వీనర్ డాక్టర్ ఎన్. సూర్యనారాయణ, వరద వీరభద్రరావు, మిరియాల చంటిబాబు, యేలేటి నానిబాబు, గండేపల్లి వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.




# మండలక్లస్టర్ ఇంచార్జి లఆధ్వర్యంలో నిర్వహించిన అనంతగిరి మహానాడు పండగ ఘనంగా విజయవంతముతో ముగిసింది.



**అనంతగిరి మండలం. 28. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు కార్యక్రమం పార్టీ శ్రేణులు జీవితంలో మర్చిపోలేని అద్భుతమైనరోజులు గుర్తుంచుకోవాలి.అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. అనంతగిరి మండల కేంద్రమైన సామాజిక భవనంలో 27. 28 తేదీలలో అనంతగిరిమండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జిలు బిడ్డ మహేష్. పాంగి సందీప్. కో క్లస్టర్లు జన్ని భాస్కర్. జాకేరి సురేష్ ల సారాధ్యం అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అధ్యక్షుడు భీమరాజు అధ్యక్షతన రెండవ రోజు గురువారం నాడు నిర్వహించిన మహానాడు పండుగ కార్యక్రమం ఘనంగా ముగిసింది ఈ కార్యక్రమానికి 500. మంది పార్టీ శ్రేణులు. కార్యకర్తలు. నాయకులు అభిమానులు పాల్గొని విజయవంతం చేయడం విశేషం మొదటిసారిగా అనంతగిరి మండలంలో మహానాడు కార్యక్రమం నిర్వహించడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సవాలు వెల్లు వేరి సాయ డిజిటల్ స్క్రిన్ ద్వారా ప్రచారం అయ్యే పార్టీ ప్రతినిధుల ప్రసంగాలను పార్టీ శ్రేణులు శ్రద్ధతో తిలకించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ ఫోటోకు మహిళా ప్రతినిధులు బూర్జలక్ష్మి. పార్లమెంటు ఉపాధ్యక్షురాలు పాంగి రాధిక తదితరులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. మహానాడు కార్యక్రమం ఘనంగా విజయవంతం అవ్వడానికి మూల కారకులు మండల క్లస్టర్ ఇంచార్జిలే క్లస్టర్ ఇంచార్జిలో శ్రమను గుర్తించి పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు భీమరాజు. శంకర్రావు. రంజిత్ రవీంద్ర. బాబి. బిడ్డ మహేష్. శివ. గంగులు. అప్పారావు. రాంబాబు భీమన్న. మహిళా ప్రతినిధులు బూర్జలక్ష్మి. రాధిక పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు

**కోవెలకుంట్ల =మే=28 ప్రజాజ్యోతి** నందమూరి తారక రామారావు 103 వ జయంతి సందర్భంగా ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు జనంలో రాజకీయ చైతన్యం కలిగించి సామాన్యులకు సాదికారత కల్పించి తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడిగా ప్రతితెలుగు వాడు గర్వించేల సినీ రాజకీయరంగాలో ఒక చరిత్ర సృష్టించిన కారణ జన్ముడు సర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు ప్రపంచానికి తెలుగుజాతి ఖ్యాతిని చాటిచెప్పిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారకరామారావు గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలు స్మరిస్తూ నివాళులు అర్పిస్తున్నాము తెలుగుజాతి ఆత్మగౌరవంగా తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అణగారిన వర్గాలకు అండగా పసుపు జెండాని నిలబెట్టారు. మహిళా సాధికారతకు బాటలు వేశారు. ప్రజల కోసం..ప్రగతి కోసం తెలుగుదేశం పార్టీని అంకితం చేశారు. సంక్షేమానికి చిరునామా అయ్యారు. అన్నా అంటే నేనున్నానంటూ ఆదుకున్నారు. కోట్లాది హృదయాల్లో కొలువైన మరణంలేని మహా మనిషి ఎన్టీఆర్‌కు జోహార్లు. పెద్దాయన మీరే తెలుగు ప్రజల కీర్తి..మీరే మాకు నిత్యనూతన స్ఫూర్తి..ఈ కార్యక్రమంలో జిల్లా మానటరింగ్ సభ్యులు బోదనం బాలనాగన్న టిడీపి మండలనాయకులు అమడాల మద్దిలేటి ధమొస్టు పవర్ పుల్ సీనియర్ విలేకరి సుబ్బరాయుడు టిడీపి అబిమానులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు



# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు..




**కంబదూరు మే 28 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు దేశం పార్టీని స్థాపించి తెలుగు ప్రజలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన మహానేత ఎన్టీఆర్ అని నాయకులు కొనియాడారు. రాజకీయాల్లో కొత్త ఒరవడిని తీసుకువచ్చి పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం పథకం, మహిళలకు ఆస్తి హక్కులు, పేదల కోసం గృహ నిర్మాణ పథకాలు, విద్యార్థులకు సంక్షేమ కార్యక్రమాలు వంటి ఎన్నో ప్రజాహిత నిర్ణయాలతో ఎన్టీఆర్ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని గుర్తుచేశారు.సినీ నటుడిగా కోట్లాది అభిమానులను సంపాదించుకున్న ఎన్టీఆర్, రాజకీయ నాయకుడిగా ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళు లర్పించిన ఎంజీఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** 2వ రోజు పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా హైబ్రిడ్ వర్చువల్ మహానాడు కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు , మరియు తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు గారి ఆదేశానుసారం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాన్ని 2వ రోజు పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని కేఎస్ఎం ప్లాజాలో హైబ్రిడ్ వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు హాజరయ్యారు.అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, కీర్తిశేషులు నందమూరి తారకరామారావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, పార్టీ ముఖ్య నాయకులు, తెలుగు యువత, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పినరయి విజయన్‌పై ఈడి దాడులు ఖండించండి.




**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం రాజ్యంగా వ్యవస్థలు అయిన ఈడి, వంటి వాటిని సొంత సంస్థలు లాగా వాడుకుంటుందని జూవీ నాయకులు వీరణాల శివ నారాయణ విమర్శించారు.కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసాలపై ఈడి అధికారులు నిర్వహించిన దాడులను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం నాడు మైలవరం మండల కేంద్రం నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు శివ నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈడి, సీబీఐ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపు చర్యలకు వినియోగిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న వామపక్ష పార్టీలను బలహీనపరచేందుకు కేంద్రం కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతోందన్నారు.కేరళలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న సీపీఎం పార్టీ నేతలపై అసత్య ఆరోపణలు చేసి ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు.ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రతిపక్షాలపై మోదీ సర్కారు దాడులను తీవ్రతరం చేసిందని ఆయన విమర్శించారు.ప్రతిపక్షాలను ప్రశ్నించే మీడియాను సహించలేని స్థితిలో బిజెపి ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేరళలో బిజెపికి కాంగ్రెస్కు మధ్య ఉన్న బంధం బట్టబయలవుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్న అభిప్రాయాలను అణచివేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం తగదని, ఇటువంటి చర్యలను ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగించడం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ మైలవరం మండల కార్యదర్శి కొండయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎల్లయ్య, జూవీ నాయకులు సంజీవ రాయుడు, పల్లా లక్ష్మి నారాయణ, పాల.నారాయణ,మోహన్, శంకర్,పాల్గొన్నారు.

# జూన్‌లో టాలీవుడ్ జాతర..

## 'పెద్ది' నుంచి 'స్వయంభూ' వరకు భారీ రిలీజ్‌లు రెడీ!

2026 జూన్ నెల టాలీవుడ్ బాక్సాఫీస్‌కు భారీ వినోదాన్ని అందించేందుకు సిద్ధమవుతోంది. విభిన్న జోనర్లలో తెరకెక్కిన సినిమాలు వరుసగా థియేటర్లలోకి రానుండటంతో సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా స్టార్ హీరోల చిత్రాలు, హారర్ కామెడీలు, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లు, స్పోర్ట్స్ డ్రామాలు ఇలా అన్ని రకాల సినిమాలు ఈ నెలలో ప్రేక్షకులను అలరించబోతున్నాయి. జూన్ మొదటి వారంలోనే టాలీవుడ్ బాక్సాఫీస్‌కు భారీ ఊపు రానుంది. జూన్ 3న 'అసురాసుర' సినిమా విడుదల కానుంది. యాక్షన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ఈ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి కనిపిస్తోంది. ఇక జూన్ 4న మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ట్రైలర్, టీజర్లు సోషల్ మీడియాలో భారీ హైప్ క్రియేట్ చేశాయి. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో యాక్షన్, ఎమోషన్, స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ ప్రధాన ఆకర్షణలుగా ఉండనున్నాయి. అదే వారంలో జూన్ 5న 'రావ్ బహదూర్' విడుదల కానుంది. అలాగే హాలీవుడ్ ఫాంటసీ యాక్షన్ చిత్రం 'మాస్టర్స్ ఆఫ్ ది యూనివర్స్' కూడా అదే రోజున ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో మొదటి వారంలోనే బాక్సాఫీస్ వద్ద మంచి పోటీ కనిపించనుంది. జూన్ రెండో వారం మాత్రం కాస్త నెమ్మదిగా ఉండనుంది. జూన్ 11న 'సంగీతం' అనే సినిమా మాత్రమే విడుదల కానుంది. సంగీతం ప్రధానంగా తెరకెక్కిన ఈ చిత్రంపై సంగీత ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. అయితే అసలు పోటీ మాత్రం జూన్ మూడో వారంలో కనిపించనుంది. జూన్ 19న ఒకేసారి నాలుగు సినిమాలు థియేటర్లలోకి రాబోతున్నాయి. 'బాలన్ ది బాయ్', 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు', హారర్ కామెడీ మూవీ 'చెట్టు మీద దెయ్యం నాకేం భయం', అలాగే ఫ్యామిలీ ఎమోషన్స్‌తో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' సినిమాలు ఒకేరోజు విడుదల కానున్నాయి. ఈ నాలుగు చిత్రాలు పూర్తిగా భిన్నమైన జోనర్లలో ఉండటంతో ప్రేక్షకులకు మంచి ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజ్ లభించే అవకాశం ఉంది. ముఖ్యంగా హారర్ కామెడీ సినిమాలకు ఇటీవల మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో 'చెట్టు మీద దెయ్యం నాకేం భయం'పై ప్రత్యేక ఆసక్తి కనిపిస్తోంది. జూన్ చివరి వారం మాత్రం బాక్సాఫీస్ వద్ద భారీ హంగామా ఉండనుంది. జూన్ 26న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ' విడుదల కానుంది. ఈ సినిమాపై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి బజ్ నెలకొంది. అదే రోజున స్పోర్ట్స్ డ్రామా 'సూపర్ గోల్' కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రాజకీయ నేపథ్యంతో తెరకెక్కిన ఇంటెన్స్ డ్రామా 'లెనిన్' కూడా జూన్ 26నే విడుదల కానుండటం విశేషం. దీంతో నెలాఖరులో మూడు ప్రధాన చిత్రాలు ఒకేసారి బాక్సాఫీస్ బరిలోకి దిగనున్నాయి. మొత్తం మీద చూస్తే 2026 జూన్ నెల టాలీవుడ్ ప్రేక్షకులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వబోతోందనే చెప్పాలి. భారీ పాన్ ఇండియా సినిమాల నుంచి చిన్న కాన్సెప్ట్ మూవీస్ వరకు అన్ని రకాల చిత్రాలు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇక వీటిలో ఏ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తుందో చూడాలి.





## వాట్ ఏ ప్లాన్ గురూ.. మహేశ్ బాబు వారణాసి వైల్డ్ యాక్షన్ ఎపిసోడ్ ఆన్ ది వే.. !

మహేశ్ బాబు కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ మూవీకి సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. షూటింగ్ దశలో ఉన్న వారణాసి కొత్త షెడ్యూల్ వార్త ఒకటి నెట్టింట హైప్ క్రియేట్ చేస్తోంది. జక్కన్న టీం నెక్ట్స్ సినిమాలో వచ్చే ఓ భారీ వైల్డ్ యాక్షన్ ఎపిసోడ్‌ను ప్లాన్ చేస్తుందట. ఒళ్లు గగుర్పొడిచే స్టంట్స్, భారీ సెట్స్, ఇంటెన్స్ యాక్షన్ కొరియోగ్రఫీ లాంటి కీ ఎలిమెంట్స్ తో ఈ షెడ్యూల్ కొనసాగనుందట. తాజా టాక్ ప్రకారం నాన్ స్టాప్ నెల పాటు రాజమౌళి టీం ప్లాన్ చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. సినిమాలో ఇదే బిగ్గెస్ట్ యాక్షన్ సీక్వెన్స్ అని.. భారతీయ సినిమా చరిత్రలో ఇప్పటిదాకా ఎవరూ ప్రయత్నించని విధంగా ఈ సీక్వెన్స్ ఉండబోతుందన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌తోపాటు మహేశ్ బాబు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఇదే నిజమైతే జక్కన్న మరోసారి తన రికార్డులను తానే బీట్ చేయడం పక్కా అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ చిత్రాన్ని శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీ ఫస్ట్ పార్ట్‌ను 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయన్నట్టు ఇప్పటికే ప్రకటించింది టీం. సెకండ్ పార్ట్ 2029లో వస్తుందని వార్తలు రాగా.. రాజమౌళి టీం రాబోయే రోజుల్లో ఏదైనా క్లారిటీ ఇస్తుందేమో చూడాలి.




## సూర్య 'విశ్వనాథ్ అండ్ సన్స్' విడుదల తేదీ ఖరారు!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'విశ్వనాథ్ అండ్ సన్స్' విడుదల తేదీ తాజాగా ఖరారైంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవ లాంగ్ వీకెండ్‌ను టార్గెట్ చేస్తూ ఈ డేట్‌ను లాక్ చేసినట్లు తెలుస్తుంది. 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి వరుస హిట్లతో జోరుమీదున్న వెంకీ అట్లూరి, ఈసారి సూర్యతో కలిసి ఒక విలక్షణమైన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాను ప్రేక్షకు ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సినిమాలో సూర్య 40 ఏళ్ల అంతర్జాతీయ పిస్టల్ షూటర్ 'సంజయ్ విశ్వనాథ్' పాత్రలో సరికొత్త లుక్‌లో కనిపించబోతుండగా.. సూర్య సరసన యంగ్ బ్యూటీ మమితా బైజు కథానాయికగా నటిస్తుంది. సీనియర్ నటీమణులు రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్, మరియు భవాని శ్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, నిమిష్ రవి సినిమాటోగ్రఫీని, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

## భారతీయ ఇండీ సినిమాకు కేరాఫ్ అడ్రస్‌గా రానా



తెలుగు హీరో రానా దగ్గుబాటికి చెందిన 'స్పిరిట్ మీడియా' మన దేశంలో ఇండీ సినిమాలకు సరికొత్త ప్లాట్‌ఫామ్‌గా మారుతూ కొత్త ట్రెండ్ సెట్ చేస్తుంది. ఇండియాలోని అన్ని భాషలకు చెందిన చిన్న చిత్రాలను, క్రియేటివ్ కథలను సపోర్ట్ చేస్తూ వాటిని థియేటర్ల వరకు తీసుకురావడానికి స్పిరిట్ మీడియా గట్టిగా ప్రయత్నిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఫిల్మ్ ఫెస్టివల్స్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న సినిమాలను, మన నేటివిటీకి దగ్గరగా ఉండే నిజాయితీ గల కథలను ప్రేక్షకుల వద్దకు తీసుకెళ్లడమే స్పిరిట్ మీడియా మెయిన్ టార్గెట్. దీనివల్ల పెద్దగా గుర్తింపు లేని ఎంతోమంది ప్రతిభావంతులైన దర్శకులు, రచయితలకు తమ కథలను దేశవ్యాప్తంగా చూపించే ఒక అద్భుతమైన ఛాన్స్ దొరుకుతోంది. ఈ ఇండీ ఫిలిం మూవ్‌మెంట్‌లో ప్రస్తుతం నార్త్ ఈస్ట్ సినిమాలు చాలా స్పెషల్‌గా నిలుస్తూ వేగంగా ఎదుగుతున్నాయి. సిక్కిం, అసోం, మణిపూర్ లాంటి ప్రాంతాల నుండి వస్తున్న సినిమాలు ప్రేక్షకులకు ఒక సరికొత్త సినిమాటిక్ అనుభూతి ఇస్తున్నాయి. అక్కడి విభిన్నమైన కల్చర్‌ని, అచ్చమైన భావోద్వేగాలని చాలా రియలిస్టిక్‌గా చూపిస్తూ ప్రపంచవ్యాప్తంగా అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇందుకు బెస్ట్ ఎగ్జాంపుల్ గా ఈ శుక్రవారం థియేటర్లలోకి వస్తున్న సిక్కిం మూవీ 'షేప్ ఆఫ్ మోమో'ని చెప్పుకోవచ్చు. ట్రిబేనీ రాయ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఇప్పటికే 15కి పైగా అంతర్జాతీయ అవార్డ్స్ గెలుచుకుంది. జోయా అక్తర్, పాయల్ కపాడియా లాంటి క్రేజీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌కి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ గా సపోర్ట్ ఇవ్వడం విశేషం. ఇలాంటి అద్భుతమైన సినిమాలను థియేటర్లకు తీసుకురావడం ద్వారా స్పిరిట్ మీడియా అన్ని ప్రాంతాల సినిమాలకు సమానమైన ఇంపార్టెన్స్ ఇస్తూ ఒక మంచి సినిమా కల్చర్ ని బిల్డ్ చేస్తోంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,